# సంపాదకీయం

## హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు !

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రాకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లుకేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి. సుమారు 2 వేల చదరపు కిలోమీటర్లు, 27 మునిసిపాలిటీలు, 33 పంచాయ తీలను కలుపుకొని స్వయం ప్రతిపత్తితో ఉండేలా హైడ్రాను అందుబాటులోకి తెచ్చారు. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం సరికొత్తగా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను అందుబాటులోకి తెచ్చింది. భూముల ధరలకు రెక్కలు రావడంతో రాత్రికి రాత్రే మట్టిపోస్తూ చెరువులను నామరూపం లేకుండా పూడ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాల తో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷-లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేసుకుంటారు. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించనున్నారు. వరద నిర్వహణకు జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పని తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. ఇలా, నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో ఆవిర్భవించిన 'హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పరిరక్షణ ప్రాధికార సంస్థ హైడ్రా పనితీరుతో నగర రూపురేఖలు మారనున్నాయి.

# సైనికుల త్యాగాలను దేశం మరవదు

మొదటిపేజీ తరువాయి..

నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుం టున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.



# ధరణి సమస్యలపై లోతుగా అధ్యయనం

మొదటిపేజీ తరువాయి..

అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణిపై కీలకంగా చర్చించిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.




# తెలంగాణ యువతకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ పూర్తయింది. ఈ క్రమంలోనే అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెలనిండా సంతోషిస్తున్నారని అన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు



వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామ న్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మదనపల్లి ఘటనలో ఎవ్వరినీ వదలబోం

రాయచోటి,జూలై26: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో విచారణ కొనసాగుతోందని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. ఇందులో ఎవరున్నా వదిలే ప్రసక్తి లేదన్నారు. మదనపల్లె నుంచి విజయవాడ వెళ్తూ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన ఆయన.. అధికారులతో సమావేశమై రెవెన్యూశాఖ రికార్డులపై పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మదనపల్లె ఘటనపై 4 బృందాలు విచారణ చేస్తున్నాయని తెలిపారు. వైకాపా నాయకుడు మాధవరెడ్డి ఇప్పటికే పరారయ్యారు. ఏడుగురిని విచారిస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక రాగానే అన్ని నిజాలు తెలుస్తాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై అనుమానం ఉంది. త్వరలోనే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం. కొందరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడుతుంది. మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశముంది. మంటల్లో దగ్ధమైన రికార్డుల రికవరీకి ప్రయత్నం చేయొచ్చు. కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల్లో లావాదేవీల రికార్డులను పరిశీలించాం. 20 ఏళ్ల తర్వాత డీ పట్టాలు ఫ్రీహోల్డ్ అవుతాయనే ఘటన జరిగినట్లు అనుమానిస్తున్నాం. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 21.16లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ అయ్యాయి. అందులో 4,400 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరిగింది. ఫ్రీహోల్డ్‌పై ఆయా జిల్లాల కలెక్టర్లు విచారణ చేపట్టారని సిసోదియా తెలిపారు.

# తగ్గుతున్న బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

భారీగా తగ్గించడమే దీనికి ప్రధాన కారణం. దీంతో నగల దుకాణాల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. మరికొన్ని రోజుల్లో పండగల సీజన్ ప్రారంభం కానున్నవేళ బంగారాన్ని కొనుగోలు చేసేందుకు జనం పోటీపడుతున్నారు. బంగారం ధర భారీగా తగ్గిన నేపథ్యంలో బంగారంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బంగారంపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడంతో దిగుమతి భారం తగ్గింది. పసిడి అక్రమరవాణాను అరికట్టేందుకు సుంకం తగ్గించాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలో సుంకాన్ని తగ్గించడంతో సుమారు కిలోకు రూ.3.90 లక్షల వరకు ధర తగ్గడం గమనార్హం. బ్జడెట్ తర్వాత 10 గ్రాముల బంగారం మీద రూ.5 వేలు మేర తగ్గింది. అటు వెండి కిలోకు రూ.7 వేల వరకు తగ్గి ప్రస్తుతం రూ.84 వేలు పలుకుతోంది. ధర తగ్గడం వల్ల రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి బంగారంపై పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. భౌతిక బంగారంగానే కాకుండా.. పెట్టుబడి సాధనంగానూ బంగారాన్ని పరిశీలించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణాన్ని, కరెన్సీ విలువ పతనాన్ని తట్టుకొని నిలబడగలిగే శక్తి పసిడికి ఉండడమే దీనికి కారణమని చెప్పారు. ఈ నిర్ణయం వల్ల స్మగ్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేయడంతో పాటు వ్యవస్థీకృత మార్కెట్ ద్వారా ప్రభుత్వానికి జీఎస్టీ, ఆదాయపు పన్ను రూపంలో రెవెన్యూ సమకూరుతుందని నిపుణులు చెబుతున్నారు. బంగారం ధరలో స్థిరత్వం అనేది అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయం, వివిధ దేశాల ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.



## రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు

అమరావతి,జూలై26: ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు.


గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్ధమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాగా.. 'ఏపీలో హింసాకాండ' అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించాలంటూ పార్టీ నేతలతో కలిసి ఆందోళనకు దిగారు.

## దమ్ముంటే అసెంబ్లీకి రా..చర్చిద్దాం

**అప్పులపై చర్చకు సిద్ధమా జగన్**
**ఎపి అసెంబ్లీలో సిఎం చంద్రబాబు సవాల్**
**రాజకీయ కోసాధింపు మాకు చేతగాదని వెల్లడి**

అమరావతి,జూలై26: దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీఎం నారా చంద్రబాబు నాయడు సవాల్ విసిరారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటా మంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళ్లు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని



వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు.. వైసీపీ పాలనలో వచ్చిందని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఘటనలో చంపినవారు ఎవరు..?.. చచ్చిపోయిన వారు ఎవరు..? నీకు సిగ్గుందా..? రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తావా...? ఆ ముసుగు తీస్తాం..?మీ బాబాయ్‌ని ఎవరు చంపాడో బయటకు తీయాలి. మాకు బాధ్యత ఉంది.. తప్పనిసరిగా బయటకు తీస్తాం. 36 మందిని మేము చంపామని అన్నావ్...? వాళ్ల పేర్లు చెప్పండి. అందులో నిజం ఉంటే నేను చర్యలు తీసుకుంటాం. అప్పుల గురించి అబద్దాలు చెప్పారు. రూ. 2 లక్షల 75 వేల కోట్లు బటన్ నొక్కి వేశామని చెప్పారు. మరి మిగతా డబ్బులు ఎక్కడ..? రూ. 9 లక్షల 73 వేల కోట్లు అప్పు మీ హయాంలో ఎలా జరిగింది..? మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం ఎలా జరిగింది..? అది అగ్నిప్రమాదమని జగన్ అబద్దాలు చెబుతున్నారు. రికార్డ్‌లను కూడా సరి చేయాల్సిన అవసరం ఉంది. బడ్జెట్ సమయంలో అన్ని విషయాలు మాట్లాడుకుందాం. ఎవరో చేసిన తప్పుకు మనం ఫలితం అనుభవి స్తున్నాం. ఎమ్మెల్యేలు వచ్చి ఒక రోడ్డు అడిగితే ఇవ్వలేని పరిస్థితి. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఎప్పుడు ఇలా చేయలేదు. అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**CHANGE OF NAME**

I, **ANSAR BIN NASAR SARRAN S/O NASER BIN AMAR SARRAN (Old name)** born on 26-04-2002 at Hyderabad Earlier was holding Passport No. G2856178 DT: 16-04-2007 hereby changing my name and henceforth in future I would be known as **ANSAR BIN NASAR S/O NASER BIN AMAR SARRAN (New Name)** R/o H.No. 3-5-786/14/1, 1st Floor ,Shear Gate King Koti, Hyderabad-500029, Telangana.

**DECLARANT.**
**ANSAR BIN NASAR**
**S/O NASER BIN AMAR SARRAN**
**Place: Hyderabad**
**Date: 26-07-2024**

## సేవాజ్యోతి శరణాలయంకు బియ్యం నిత్యావసర వస్తువులు



**బెల్లంపల్లి,జూలై 27(ప్రజా జ్యోతి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ లో గల సేవాజ్యోతి శరణాలయం కు, బెల్లంపల్లి వాస్తవ్యులు కీ"శే"బత్తుల కుమారస్వామి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శ్రీమతి సరోజినీ, కూతురు రజిత కలిసి కుమారస్వామి వర్ధంతి రోజైనా వారి జ్ఞాపకార్థం బియ్యం, నిత్యావసర వస్తువులు సేవాజ్యోతి శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలకు అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు, శరణాలయం వ్యవస్థాపకులు మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మా ప్రార్ధన అని తెలిపారు, ఇలాంటి అభాగ్యులకు నిర్భాగ్యులకు నిరంతరం తోడుండాలని కోరుతూ ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే ఫోన్ ఫే నెం 9666152321కు మీకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేసి ఆదుకోగలరని ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు స్వప్న సగర, కొంకటి కృష్ణ, గుండ ఐలయ్య, శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహానికి మరమత్తులు చెపించాలి

– కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్





**వాంకిడి, జులై 26(ప్రజాజ్యోతి )** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్,కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై జూలై 20 నుండి ఆధ్వర్యంలో అధ్యయన యాత్రలో భాగంగా ఈ రోజు వాంకిడి మండల కేంద్రంలోని గల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను కేవీపీయస్ బృందం సందర్శించి విద్యార్థులతో సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కేవీపీయస్ బృందానికి విద్యార్థులు పలు సమస్యలను దృష్టికి తీసుకురావడం జరిగింది సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు రెండు ఒకే చోట కొనసాగుతున్నాయి 4 గదులలో రెండు వసతి గృహాలకు సంబంధించిన 120 మంది విద్యార్థులు ఉంటున్నారు మిగితా గదులు వర్షం వలన ఎప్పుడు కులుతాయే తెలియని పరిస్థితిలో విద్యార్థులు బయంతో ఉంటున్నారు అంతే కాకుండా సాంఘిక సంక్షేమ శాఖలో చదువుతున్న విద్యార్థులకు నేటికీ నోట్ పుస్తకాలు ఇవ్వలేదు అంతే కాకుండా గత రెండు సంవత్సరాలకు వచ్చి అన్న సోలార్ హిటర్లు నేటికీ వసతి గృహానికి బిగించలేదు దీని వలన అవి విద్యార్థులకు నిరుపయోగంగా ఉన్నాయి రెండు గదులలో పాఠశాల.కళాశాల హాస్టల్ లు కొనసాగడం వలన విద్యార్థులు ఇరుకు గదులలో ఇబ్బందులు పడుతూ ఉంటున్నారని అంతే కాకుండా ఆ యొక్క భవనం కాల పరిమితి పూర్తి అయిందని రేకులు వర్షానికి కురవడం వలన నిద్ర పోవడానికి ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు వెంటనే పాఠశాల వసతి గృహానికి నూతన భవనం మంజూరు చేయాలని అన్నారు అంతే కాకుండా కళాశాల విద్యార్థులకు వేరుగా హాస్టల్ ను మంజూరు చేయాలని అవుతున్న నేటి వరకు వెంటనే సోలార్ యంత్రాలు అమర్చి విద్యార్థులకు వేడి నీళ్లను అందుబాటులో తీసుకో రావాలని . ఒకపక్క నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు ఆకాశన్ని అంటుకుంటున్నాయి. కానీ వసతి గృహాలు విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రుచికరమైన భోజనం అందడం లేదన్నారు. ఒక వార్డెన్ రెండు మూడు హాస్టల్లు చూస్తున్నారన్నారు. పర్యవేక్షణ లోపం జరుగుతుందన్నారు. ప్రతి హాస్టల్ కు రెగ్యులర్ వార్డెన్ నియమించాలన్నారు. జిల్లావ్యాప్తంగా సర్వేల్లో వచ్చిన సమస్యలపై కలెక్టర్ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వసతి గృహాల సమస్యలు పరిష్కారం చేసే దిశగా కెవిపిఎస్ పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

– పట్టణ రెండవ ఎస్ఐ ఎన్ శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, జులై 26( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ చౌరస్తా నందు శుక్రవారం పట్టణ రెండోవ ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలు పై అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత కాలంలో అండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్లు ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఏదైనా సమస్య ఉన్న, అపరిచిత వ్యక్తులు కనిపించిన, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, అంకయ్య, బ్లూ కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

### చీకోటి ప్రవీణ్ చీకటి జీవితం నుండి

## కదిరే కృష్ణకు ప్రభుత్వము నుండి రక్షణ కల్పించాలి

– నక్క రాజన్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు

**నిర్మల్/ సారంగాపూర్ / జూలై 26 ( ప్రజా జ్యోతి )** వెంకటేశ్వర సుప్రభాతం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కదిరే కృష్ణ పై వివిధ పోలీస్ స్టేషన్ లలో కేసులు పెట్టడం జరిగింది. వాటి గురించి వివరణ ఒక ప్రైవేటు కార్యక్రమంలో డాక్టర్ కదిరే కృష్ణ మాట్లాడుతూ సంస్కృతుల్లో ఉన్న వెంకటేశ్వర సుప్రభాతాన్ని తెలుగులో అనువదిస్తూ అర్థం చెప్పే ప్రయత్నం చేస్తూ వివరణ ఇచ్చారే గాని ఎవరిని నిందించలేదు ,దూషించలేదు. మొత్తం వీడియోలు చూపించకుండా కాంట్రవర్సీ చేసే అంశాలను ఆడ్ చేసి దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసి వ్యక్తిగత ఇమేజ్ కోసం వాడుకోవాలని చూస్తూ హిందూ సమాజాన్ని రెచ్చగొడుతున్నారు కదిరే కృష్ణ ఈ విషయంపై వివరణ ఇస్తూ నేను మాట్లాడిన మాటల వల్ల మీ మనోభావాలు దెబ్బతింటే క్షమించండి అని కూడా కోరడమైనది. అయినా కూడా చట్టం నీ లెక్కచేయకుండా డాక్టర్ కదిరే కృష్ణ ని నరకండి ,కొట్టండి చంపండి ,భౌతిక దాడులు చేయండి అంటూ ,నాన బూతులు తిడుతూ చీకోటి ప్రవీణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యల వాళ్ల ,ఆ మాటల వల్ల రాష్ట్రంలో, దేశంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లె అవకాశం ఉంది గనుక తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తనను అదుపులోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మనీ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు అన్నారు.

### తానూర్ మండలంలో పలువురు కుటుంబ

## సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి



**నిర్మల్/ తానూర్ / జులై 26 ( ప్రజా జ్యోతి )** తానూరు మండలంలోని ఝరి బి గ్రామంలో బుర్రె బాయి అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి శుక్రవారం రోజు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది మాజీ శాసనసభ్యులు వెంట కాంగ్రెస్ నాయకులు జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బామ్ని రాజన్న , ఆనందరావు పటిల్,పోత రెడ్డి , దేవిదాస్, మాధవ్, గంగారెడ్డి డాక్టర్ బాబు, నాగన్న,కేశవ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి



**రామకృష్ణాపూర్, జులై 26( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ సిహెచ్పిలో పనిచేస్తున్న రైల్వే సైడ్ కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల చివరికి వచ్చిన కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటివరకు వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నెల అంత కష్టపడి పనిచేసిన కార్మికులకు సమయానికి వేతనాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు, వేతనాలు ఇప్పించడంలో సింగరేణి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ప్రతినెల ఏడవ తేదీన వేతనాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చిన అధికారులు పూర్తిగా దానిని అమలు చేయించడం లేదన్నారు.దీనిపై ఏరియా జిఎం దృష్టి పెట్టి వెంటనే కార్మికులకు సరైన సమయంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకొని, వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టే కాంట్రాక్టర్ల పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద లచ్చన్న, సి హెచ్ కొమురయ్య, కే లక్ష్మయ్య, మల్లయ్య, లచ్చన్న, వెంకటేష్, మల్లేష్, బానయ్య, శ్రీనివాస్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

– ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది

– ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దిగంబర్ నవీన్



**నిర్మల్ జిల్లా 26 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిగంబర్ నవీన్ అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయాన్ని నిరసిస్తూ బడ్జెట్ పత్రాలను దోషం చేయడం జరిగింది. అనంతరం దిగంబర్ మాట్లాడారు..అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చర్చే లేదు. యూనివర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్సిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఎఐ ప్రశ్నిస్తుందన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్సిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు,మహిళ యూనివర్సిటీఅభివృద్ధి కోసం. 500 కోట్లు నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్సిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్సిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్సిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్సిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ,వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, ముత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని, గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదన్నారు.స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నవీన్, రాహుల్, కార్తీక్ , కిరణ్ నాయకులు పాల్గొన్నారు.

## చీకోటి ప్రవీణ్ నీ పద్ధతి మార్చుకోండి

– కదిరే కృష్ణకు బహిరంగ క్షమాపణ చెప్పండి

– లేకుంటే తీవ్రమైన ఆందోళనలు చేపడుతాం

– తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్



**నిర్మల్ జులై 26 ( ప్రజా జ్యోతి )** వెంకటేశ్వర సుప్రభాతం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కదిరే కృష్ణ పై వివిధ పోలీస్ స్టేషన్ లలో కేసులు పెట్టడం జరిగింది. వాటి గురించి వివరణ ఒక ప్రైవేటు కార్యక్రమంలో డాక్టర్ కదిరి కృష్ణ మాట్లాడుతూ సంస్కృతుల్లో ఉన్న వెంకటేశ్వర సుప్రభాతాన్ని తెలుగులో అనువదిస్తూ అర్థం చెప్పే ప్రయత్నం చేస్తూ వివరణ ఇచ్చారే గాని ఎవరిని నిందించలేదు ,దూషించలేదు. మొత్తం వీడియోలు చూపించకుండా కాంట్రవర్సీ చేసే అంశాలను ఆడ్ చేసి దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసి వ్యక్తిగత ఇమేజ్ కోసం వాడుకోవాలని చూస్తూ హిందూ సమాజాన్ని రెచ్చగొడుతున్నారు కదిరే కృష్ణ ఈ విషయంపై వివరణ ఇస్తూ నేను మాట్లాడిన మాటల వల్ల మీ మనోభావాలు దెబ్బతింటే క్షమించండి అని కూడా కోరడమైనది. అయినా కూడా చట్టం నీ లెక్కచేయకుండా డాక్టర్ కదిరి కృష్ణ ని నరకండి ,కొట్టండి చంపండి ,భౌతిక దాడులు చేయండి అంటూ ,నాన్న బూతులు తిడుతూ చీకోటి ప్రవీణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యల వాళ్ల ,ఆ మాటల వల్ల రాష్ట్రంలో, దేశంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లె అవకాశం ఉంది గనుక తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తనను అదుపులోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మనీ తెలంగాణ రాష్ట్రఅంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి. బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ మెంబర్ నిగులాపు లింగన్న, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ రొల్ల పురుషోత్తం దామ భూమేష్ నిర్మల్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కత్తి నవీన్ జైల లింగయ్య లు అన్నారు.

## విద్యార్థులను వాగు దాటించిన ఉపాధ్యాయుడు

– పాలకులు ప్రభుత్వాలు మారిన అభివృద్ధి శూన్యం.

– పాఠశాలకు పిల్లలను పంపడానికి భయాందోళనలలో తల్లిదండ్రులు



**పెంచికల్పేట మండలం జూలై 26 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం జైహింద్పూర్ గ్రామంలో రెండు రోజులుగా కుస్తున్న వర్షాలకు గ్రామ శివారులోని పెద్దఒర్రె ఉప్పొంగిందిం. దీంతో ప్రభుత్వ పాఠశాలకు చేరాలంటే విద్యార్థులు ఒర్రెదాటాల్సిన పరిస్థితి. చేసేదేమీ లేక ఉపాధ్యాయుడు సంతోష్ విద్యార్థులను భుజాలపై ఎత్తుకొని క్షేమంగా అవతలి ఒడ్డుకు చేర్చారు. గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుడిని అభినంధించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా గ్రామానికి అభివృద్ధి మాత్రం శూన్యంలోనే ఉంది. పిల్లల్ని పాఠశాల పంపియాలంటే భయభ్రాంతులకు గురవడం జరుగుతుంది అని పిల్లల తల్లిదండ్రులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు.

### బాధిత కుటుంబానికి

## చెక్కు అందజేస్తున్న రీజనల్ మేనేజర్ గుప్తా



**సిర్పూర్ టి ప్రజాజ్యోతి జులై27** ఎస్బిఐ బ్యాంకులో వెయ్యి రూపాయలు ప్రమాద భీమా చేసుకోగా దాగం భీమయ్య ట్రైన్ ఆక్సిడెంట్ లో మృతి చెందాడు. ఈ మేరకు ఎస్బిఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బాధితుని కుమారుడు దాగం ప్రశాంత్ కు 20 లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ప్రజలు ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలోఎస్బిఐ మేనేజర్ నూతన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా జ్యోతి దినపత్రికలో

## వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు



**బెల్లంపల్లి,జూలై 27(ప్రజా జ్యోతి)** మంచిర్యాల జిల్లా: బెల్లం పల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని బోయపల్లి బోర్డ్ వేణు నగర్ లోని 34 వార్డులో చిన్నపాటి వర్షానికి చెరువు కనపడడం చూసి ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ గురువారం రోజున వార్తను ప్రచారం చేశారు, వచ్చిన వార్తకు అధికారులు స్పందించి తాండూర్ కార్యదర్శి దివాకర్ ఆధ్వర్యంలో నీటిని తొలగించి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు, ఈ సందర్భంగా గ్రామస్థలు మాట్లాడుతూ ప్రజా జ్యోతి యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### తాండూర్ ఎస్ఐగా

## కిరణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ




**బెల్లంపల్లి,జూలై 27(ప్రజా జ్యోతి)** తాండూర్ ఎస్సైగా డి. కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నార. పోలీస్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం ఎస్ఎఫ్ఐ

అచ్చంపేట జూలై 26 ( ప్రజా జ్యోతి )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి సయ్యద్ వారి సమస్యలను




తెలుసుకుంటూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సమస్యల సాధనకై ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని వారన్నారు. అనేక విధాలుగా సమస్యలు అడిగి తెలుసుకొని, బస్సు సమస్య మరియు హాస్టల్లో సమస్యలు అనేక రకాలుగా ఉన్నటువంటి పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. అదేవిధంగా సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల పక్షాన, విద్యార్థుల వెంట ఉండి పని చేసే ఆర్గనైజేషన్ ఎస్ఎఫ్ఐ అని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయని యెడల పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుల్తాన్, టౌన్ కమిటీ సభ్యులు ఉదయ్, శివ, అఖిల్,అనిల్,హేమా,ఉష తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 26:

జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోనీ పెద్దదిన్నె గ్రామాలలో. ప్రాథమికోన్నత పాఠశాల లో గత కొన్ని సంవత్సరాలనుండి విద్యార్థులకు విద్య బుద్ధులు నేర్పినా గురువులు వృత్తి ధర్మంలో భాగంగా వేరే పాఠశాలలకు బదిలీ పై ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు మల్దకల్ కు. స్వాములు




పూడూర్ కు. అన్వార్ తిమ్మాపూర్ కు బదిలీ పై వెళ్లారు.బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు కరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గత కొన్న సంవత్సరాలనుండి పాఠశాలకు వారు చేసిన సేవలు,పాఠశాల అభివృద్ధికి వారు చేసిన కృషి నీ గ్రామస్తులు కొనియాడారు.బదిలీ పై వెళ్లినప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు మాట్లాడుతూ,గ్రామంలో ఉన్న ప్రజ లందరి సహాయ సహకారంతో తమ వంతు గా వృత్తి ధర్మనీ పాటిస్తూ విద్యార్థులుకు భోదించడం జరిగింది అన్నారు.అలాగే గత పది సంవత్సరాలనుండి పాఠశాలలో పనిచేసి విద్యార్థులను,గ్రాస్తులతో ఉన్నా అనుబంధం ప్రేమ అనురాగాలు స్థిరస్థాయిగా నిలిచి పోతాయి అన్నారు. అనంతరం బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను నూతన ఉపాధ్యాయులు. విద్యార్థులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు,అలాగే గ్రామ మాజీ సర్పంచ్ ల సంఘం తాలుక అధ్యక్షులు,తాజా మాజీ వైస్ ఎంపిపి భర్త శ్రీనాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,మాజీ విద్య కమిటీ చైర్మన్ వెంకన్న అమ్మ ఆదర్శ పాఠ శాల చైర్మన్ మహేశ్వరీ రామూర్తి లు శాలువ పూలమాల తో సన్మానం చేశారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరామ్, హుసేన్,రావులచెర్వు ఉపాధ్యాయులు రాజశేఖర్,గ్రామ పెద్దలు రాంభూపాల్ రెడ్డి, యూవకులు వెంకటేష్ రెడ్డి నాగరాజ్,శేఖర్ రెడ్డి. విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వనపర్తిలో భాజపా ఎస్టీ మోర్చాలో పలువురికి కీలక బాధ్యతలు

### - ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్

వనపర్తి టౌన్, జులై 26 (ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కేతావత్ రవి




నాయక్ శుక్రవారం వనపర్తి జిల్లా భాజపా కార్యాలయంలో ఎస్టీ మోర్చా జిల్లా కమిటీకి సంబంధించి ఇద్దరికీ ఎస్టీ మోర్చాలో బాధ్యతలు ఇవ్వడం జరిగింది. గట్లఖానాపూర్ స్కూల్ తాండకు సంబంధించిన లాల్ సింగ్ నాయక్ నూ జిల్లా ఉపాధ్యక్షులుగా, ఖిల్లా ఘనపురం మండలం రోడ్డు మీదీ తాండకు చెందిన లాలూ నాయక్ ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో భాజపా ఎస్టీ వర్గానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాల గురించి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పార్టీ ఎదుగుదలలో ఎస్టీ మోర్చాకు సంబంధించి ఉన్నత స్థాయిలో మంచి నాయకులుగా పనిచేస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్దారంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రతి పాదన

### - సానుకూలంగా స్పందించిన బ్యాంక్ అధికారులు

వనపర్తి, జులై 26 (ప్రజా జ్యోతి):



వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని గ్రామ పెద్దలు కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యూనియన్ బ్యాంక్ చీఫ్ జర్నల్ మేనేజర్ కి పంపిన ప్రతి పాదన మేరకు స్పందించిన సంబధిత బ్యాంక్ అధికారులు గ్రామాన్ని సందర్శించి బ్యాంకు ఏర్పాటుకు కావలసిన స్థల పరిశీలన చేపట్టారు. ఈ బ్యాంక్ ఏర్పాటు తో చుట్టూ ఉన్న 8 నుంచి 10 గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దల, యువకుల నుంచి బ్యాంకు అధికారులు వివరాలను సేకరించారు. గ్రామంలో బ్యాంక్ ఏర్పాటుకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయని త్వరలోనే ఏర్పాటుకు సంబంధించిన చర్యలు చేపడతామని అధికారులు గ్రామస్తులకు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు యువకులు బ్యాంకు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అచ్యుత రామారావు, బ్యాంక్ అధికారులు, గ్రామ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చటి మొక్కలతోనే బావి తరాలకు భవిష్యత్తు : జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల జూలై 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):

మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పాల్గొన్నారు. వాతా వరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని, తద్వారనే బావితారలకు మంచి భవిష్యత్ అందించగలమని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ,వాతావరణ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా బావించి మొక్కలు నాటాలని, పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతో పాటు,వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు ముందుండడం జరుగుతుందని,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్దేశిత మొక్కలు నాటాడ%శీ% జరుగుతుందని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయాల ఆవరణ లో ఈ రోజు మొత్తం 605 మొక్కలు నాటినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి కె.గుణ శేఖర్,డీ.ఎస్పీ సత్యనారాయణ,కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటేష్,హారీఫ్, సూపరింటెండ్ నాయిం,టౌన్ ఎస్సై శ్రీనివాస్, రూరల్ ఎస్సై పర్వతాలు,ఎస్సై లు రజిత, జి.రజిత,ఆర్.ఎస్సై లు విజయ్



భాస్కర్,చంద్ర కాంత్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

### - దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

వనపర్తి, జులై 26 (ప్రజా జ్యోతి):

గ్రామాల్లో పరిశుభ్రత దోమల నివారణ పై విస్తృత అవగాహన కల్పించాలని



అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా రేవల్లి, గోపాల పేట మండలాల్లో పర్యటించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాత తండా, తల్పనూర్, నాగపూర్, బండ్రాయిపాకుల గ్రామాలను సందర్శించి డ్రైడే నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మురుగు కాలువల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగు నీరు సజావుగా పారే విధంగా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో బయట పడిఉన్న కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మూతలు పడేయడం వల్ల వాటిలో నిలిచే కొద్దిపాటి వర్షం నీళ్ల లో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టీ వాటి సంతానం వ్యాప్తి చెందిస్తాయన్నారు. అందువల్ల వాటిని లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాలువలు శుభ్రం చేసి సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా మంచి నీటి ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి రిజిస్టరు లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట మండలంలోని జడ్పి హైస్కూల్లో మొక్కలు నాటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపీఓ, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు భాజపా అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

### - భాజపా పట్టణ అధ్యక్షులు బచ్చు రాము

వనపర్తి టౌన్, జులై 26 (ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ బంకెట్ హాల్లో శుక్రవారం భాజపా పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో భాజపా వనపర్తి పట్టణ శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజా వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ.. స్థానిక వార్డులలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తిలో 64 బూత్ లకు గాను 43 బూత్ లలో బిజెపి కి మెజార్టీ ఓట్లు వచ్చిందనీ తెలిపారు. దాదాపు 20 బూత్ స్థాయిలో సెకండ్ గేర్ లో ఉన్నదనీ రాబోయే కౌన్సిలర్ ఎన్నికలలో ప్రతి ఒక్కరం బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ప్రజల్లోకి వెళ్లి పని చేయాలని ఆయన సూచించారు. వార్డులలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు పీఎం విశ్వకర్మ, ఆవాస్ యోజన అంత్యోదయ, రేషన్ కార్డులు, పింఛన్ల వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల వివరించాలని కోరారు. ప్రజలకు చేరువలో ఉండి పనిచేయడం వలన కచ్చితంగా కౌన్సిలర్ గా గెలిచి మున్సిపల్ లో భాజపా జెండా ఎగురవేస్తామని పిలుపునిచ్చారు. అదేవిధంగా వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ప్రజల్లోకి వెళ్లి పనిచేస్తే కచ్చితంగా ఆశీర్వదిస్తారని 33 వార్డులకు గాను 26 వార్డులు గెలిచి బిజెపి సత్తా చాటాలని ఆయన బిజెపి శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ గెలవాలని బీజేపీ కైవసం చేసుకోవాలని ఎద్దుల రాజయ్య వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మున్నూరు రవీందర్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి



శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కొమ్ము శామ్యూల్, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగురు లక్ష్మి, జిల్లా కార్యదర్శి పుష్ప, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారీ ర్యాలీ

- ఇరు దేశాల ఒప్పందాలను పాక్ తూట్లు పొడిస్తేలి
- భారత్ తూటాలతో సమాధానం చెప్పింది

నాగర్ కర్నూల్ జులై 26( ప్రజా జ్యోతి ప్రతినిధి)

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా విద్యార్థి సేన మరియు యువసేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తా కూడలి వద్ద వందల మంది విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ ముఖ్య అతిథిగా పాల్గొని విజయ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రతీ ఒక్కరికీ మిఠాయి పంచి అనంతరం మాట్లాడారు పాకిస్తాన్ ఇరు దేశాల ఒప్పందానికీ తూట్లు పొడిస్తే.. భరత సైన్యం తూటాలతో సమాధానం చెప్పిన తీరు ప్రపంచం చూసిందని అన్నారు. 1999 సం,లో దాదాపు 60 రోజుల పాటు భీకరంగా జరిగిన కార్గిల్ యుద్దంలో భారత్ దేశం గెలిచి పాకిస్తాన్ దాసోహోమై మన దేశం విశ్వ గురువు అంటున్నాయని గర్వంగా చెప్పారు. ప్రపంచంలో అతి పెద్ద యుద్ద భూమి సియాచిన్ కొండ పైన మన సైనికులు పోరాడిన తీరు చూసి ప్రపంచ




దేశాన్ని చావు దెబ్బ కొట్టిందనీ తెలిపారు జూలై 26 తేది భారత్ దేశ ధైర్య సహసాలకు తెగింపుకు సైనికుల త్యాగానికీ విజయానికి అంకితమని వివరించారు. ఆనాడు పాకిస్తాన్ దేశానికీ మద్దతు తెలిపిన కొన్ని దేశాలు, ఈ రోజు భారత్ దేశానికి దేశాలు భారత్ దేశం యొక్క తెగువ గమనించాయని అన్నారు.
పాకిస్తాన్ పిరికిపంద చర్యకు సరైన సమాధానం భారత సైన్యం గొప్పతనం ఎప్పటికీ సజీవంగా ఉంటుందని తెలిపారు. అక్రమంగా కార్గిల్ కోసం ఆనాడు వచ్చారు తగిన బుద్ధి చెప్పాం, తిరిగి ఈ నాడు కాశ్మీర్ కోసం వస్తున్నారు ఎదో ఒక రోజు భారత్ కచ్చితంగా సమాధానం చెప్పి తీరుతుందనీ అన్నారు. కార్గిల్ యుద్ధంలో మరణించిన సైనికుల త్యాగం ఎన్నటికీ మరువలేమనీ అన్నారు.
ఆనాడు కార్గిల్ కొండా కదూ కద కార్గిల్ యుద్ద భూమి పైన గాలి పీల్చిన ప్రాణాలతో తిరిగి వెల్లకుండా వారిని అంతం చేసిందని, ఈ తరుణంలో భరత సైన్యంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించిన విషయం బాధను మిగిల్చిందనీ అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు రోజు రోజుకు దిగజారీ పోతు దేశంలోకి వచ్చేందుకు చూస్తున్నాయని ఈ సారి భారత్ దేశం పైకి వస్తే తీవ్రంగా నష్టపోయేది ఆ దేశమే అంటు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో యువసేన రాష్ట్ర కార్యదర్శి జంపుల సాయి, రాష్ట్ర నాయకులు వినోద్, అజయ్, మరియు విద్యార్థి సేన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు ఎడ్ల మారుతీ, యువసేన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు మాచారం విష్ణు, అచ్చంపేట అసెంబ్లీ కన్వీనర్ గంజా వెంకటేశ్ మరియు తదితరులు ఉన్నారు.

## వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

వనపర్తి టౌన్, జులై 26 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీతని శుక్రవారం జిల్లా కోర్టులో జిల్లా ఎస్పీ



ఆర్ గిరిధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లా స్థితిగతులపై, న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న కేసుల పై జిల్లా ప్రధాన న్యాయమూర్తితో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డిఎస్పి జె వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణ రావు, టౌన్ ఎస్ఐ జయన్న, రూరల్ ఎస్ఐ 2 బాలయ్య, కోర్టు లైసనింగ్ అధికారి సత్యం, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

దేవరకద్ర, జులై 26 (ప్రజా జ్యోతి) మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంఘం సభ్యులతో సమావేశం



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు శ్రీనిధి ద్వారా డైరీ, కోళ్ల ఫామ్స్ ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గలవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా రాణించడానికి అమ్మ ఆదర్శ పాఠశాలతో పాటు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టటానికి మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని, గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలుకే

–నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)26 జూలై: లి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 14 మంది షి టీంతో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పోలీస్ వింగ్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించి అనంతరం ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇకనుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన,నంబర్ ప్లేట్ లేని బండిని నడిపిన, మైనర్లకువాహనం ఇచ్చిన బండి సీజ్ చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించి,అవగాహన సదస్సుకు వచ్చిన వారితో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్,కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు,ఏ ఆర్ డి ఎస్ పి చారి, ఎస్ ఐ లు గోవర్ధన్,ఆర్ఎస్ఐలు కళ్యాణ్ హౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

* కడియం శ్రీహరి
* ఇండియన్ బ్యాంకు ఖాతా దారులైన రైతులకు రుణమాఫీ నిధులు అందక ఇబ్బందులు.
* విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.
* నేరుగా మల్యాపూర్ ఇండియన్ బ్యాంక్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే.
* స్వయంగా బ్యాంక్ అధికారులు, అగ్రికల్చర్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే.
* రైతులకు అండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి.
* ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన 8 గ్రామాల రైతులు.



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జూలై 26 ( ప్రజాజ్యోతి ) :** చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులు మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులైన రైతులకు అందకపోవడంతో బ్యాంక్ వద్ద నిరీక్షిస్తున్న రైతులకు శుక్రవారం రోజున మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అండగా నిలిచారు. విషయం తెలిసిన వెంటనే బ్యాంక్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఖాతాదారుల లిస్టును పరిశీలించారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నగదు రైతుల ఖాతాల్లో జమ కాలేదని గుర్తించారు. వెంటనే వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు తో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే సరిదిద్దిన రైతుల ఖాతాల లిస్టును రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ అధికారులకు పంపించామని పేర్కొన్నారు. బ్యాంకు పొరపాటు వల్లే రైతులకు నష్టం జరిగిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బ్యాంకు సి బ్బంది పై చర్యలు తీసుకుంటామన్నారు. ఎనిమిది గ్రామాలకు సంబం ధించిన 3,625 మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణ మాఫీ వర్తించబోతుందని స్పష్టం చేశారు. ఇందులో రూ. లక్ష లోపు పంట రుణాలు తీసుకున్న వారు, లక్ష 50వేల లోపు పంట రుణాలు తీసుకున్న వారు ఉన్నారని, అదే విధంగా రెండు లక్షల లోపు, ఆ పైన కూడా పంట రుణాలు తీసుకున్న వారు కూడా ఉన్నారని, ఈ మూడు రకాల రైతులకు సంబంధించిన లిస్టులను పరిశీలించి, ఆధార్ నెంబర్ సరిచేసి మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి రుణమాఫీ కొరకు పంపించడం జరిగిందన్నారు. అర్హులైన రైతుల పేర్లు లిస్టులో లేకపోతే వెంటనే అగ్రికల్చర్ ఆఫీసర్ కు దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు సూచించారు. డిసెంబర్ 9 2023 ఇండియన్ బ్యాంకులో లోను అకౌంటు కలిగి ఉన్నవారికి మాత్రమే రైతు రుణమాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అర్హులందరికీ రైతు రుణమాఫీ నిధులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేయబోతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందే బాధ్యత నేను తీసుకుంటునని భరోసా ఇచ్చారు. రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అన్నారు. ఇక తమ సమస్య తెలిసిన వెంటనే స్వయంగా ఎమ్మెల్యే వచ్చి సమస్య పరిష్కరించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మండలం జులై 26 ప్రజా జ్యోతి.** మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముదిరాజ్ బిడ్డ గంట వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి శుక్రవారం నిత్యవసర వస్తువులు, ఒక క్వింటా బియ్యం అందించడం జరిగింది.ఆపదలో ఎవరున్నా నేనున్నానని భరోసా ఇచ్చి నిరుపేద కుటుంబాలకు తోడుగా నీడలా ఉంటూ నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపుతున్న ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ సురేంద్రనాయక్ తెలియజేశారు.మా కుటుంబాన్ని ఆదుకున్నందుకు ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిన కుమార్, ప్రశాంత్, ఎన్ ఎస్ యు పి ఎస్ సి లీడర్ సుధాకర్, బోయిని దేవేందర్,కుమార్, కోలా సంపత్, బోయిని సుధాకర్, బాధ రవి, ఈర్ల యాకాంబరం, బోయిని కొమురయ్య, కుక్కల రాకేష్ పిప్పల శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర గుడిలో అమ్మవారికి శాఖంబరి అలంకరణ

**జనగామ జులై 26(ప్రజా జ్యోతి ):** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర గుడిలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శాఖంబరి అలంకరణ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శాకంబరి అలంకరణలో భక్తులను చిరునవ్వుతో పలకరించిన అమ్మవారు. దేవాలయ కమిటీ సభ్యుడు చుంచు శ్రీకాంత్ ఆధ్వర్యంలో గర్భాలయ ఆవరణ అంతా వివిధ రకాలైన కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శాకంబరి రూపంలో శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని చూసి భక్తులు పులకరించారు. ఆషాడ మాసం శుక్రవారం పర్వదినం సందర్భంగా అమ్మవారికి శాకంబరి అలంకరణ తో పాటు పూజ మరియు మహా పూర్ణాహుతి చేసి మహా హారతి ఇవ్వడం జరిగింది. శాకంబరి అలంకరణలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయనీ నమ్మకం. ఈ యొక్క కార్యక్రమంలో సౌమ్య, అనురాధ, భారతమ్మ, రాణి, అమృతమ్మ, రేణుక, అమ్మాయి,మా శెట్టి ఉమా ప్రకాష్, లత, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# అధికారులు అంకితభావంతో పని చేయాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**కొత్తగూడ,జులై26(ప్రజాజ్యోతి)** సీజనల్ వ్యాధులు, అంతర్గత రోడ్ల నిర్మాణము, స్త్రీ శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రం రైతు వేదికలో కొత్తగూడ ,గంగారం మండలాలకు సంబంధించి, అధికారులు సీజనల్ వ్యాధులు అంతర్గత అభివృద్ధి పనులు, స్త్రీ శిశు సంక్షేమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో టీబి, న్యూట్రిషన్ ఎన్ సి డి, ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించాలని, సబ్ సెంటర్స్ ,అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా, స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలనీ, జిల్లాస్థాయిలో యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని ప్రతి (15) రోజులకు ఒకసారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు పెండింగ్ పనులు ఉంటే వెంట వెంటనే పూర్తి చేయాలని ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు,గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వసతి గృహాలు సీజనల్ వ్యాధుల అరికట్టడం, సానిటైజేషన్, వాటర్ ట్యాంక్స్ శుభ్రత, క్లోరినేషన్, గ్రామాలలో క్లీనింగ్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు,మండలాల పరిధిలో శ్యామ్, మామ్, కేసులను నార్మల్ స్థాయికి తీసుకురావడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,(260) మంది బాలికలు చదువుకుంటున్న ఈ ఉన్నత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, స్వయంగా హాస్టల్లోని కిచెన్, టాయిలెట్స్, వంటగది, మెడికల్ రూమ్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లను తనిఖీ చేసి హాస్టల్లో పరిశుభ్రత పాటించాలని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని టీచర్లను ఆదేశించారు,ప్రాథమిక ఆరోగ్య ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలోని ల్యాబ్ ఫార్మసీ, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ,ఎం సి డి కౌంటర్, ఐపీ రూమ్, డెలివరీ రూమ్ ఆపరేషన్ థియేటర్,లను తనిఖీ చేశారు, నార్మల్ డెలివరీ అయిన కొత్తగూడ మండలం పోలారం గ్రామానికి చెందిన మహేశ్వరి,తో మాట్లాడుతూ, అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు,సబ్ సెంటర్ పరిధిలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని సూచించారు,ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సక్రమంగా నిధులు నిర్వహిస్తే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని అందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ప్రతి ఒక్క ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో శ్రద్ధగా పనిచేయాలని , నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు,కొత్తగూడ,గంగారం మండలాలకు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ఒకటే ఉందని మరొకటి మం జూరు చేయవలసిందిగా స్థానికులు కలెక్టర్ ను కోరారు,ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) లెనిన్ వత్సాల్ టోప్పో, జిల్లా పరిషత్ సీఈవో నర్మదా, వైద్యా ధికారిణి డాక్టర్ కళావతి భాయి, డిపిఓ హరిప్రసాద్, డిడ బ్ల్యూఓ వరలక్ష్మి, కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

* ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళా ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు
* బిజెపి నాయకులకు అవగాహన లేకనే విమర్శలు
* వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
* 51మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి



**హన్మకొండ, జులై26(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా అభ్యున్నతే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఇందిరమ్మ రాజ్యంలో రానున్న రోజుల్లో మహిళా సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హన్మకొండ మండలానికి సంబదించిన 51మంది లబ్దిదారులకు రూ.5105916 ల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళికబద్దంగా జరగాల్సిన వ్యవస్థను గత పాలకులు నిర్వీర్యం చేశారు అన్ని సద్దుకుంటూ ప్రజారంజక పాలనా లక్ష్యంగా ఆసెంబ్లీ వేదికగా ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయాన్నీ గుర్తు చేశారు.జిల్లాలో మొదటి సరిగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చెక్కులు అందించడం చాలా సంతోషం అన్నారు. రానున్న రోజుల్లో మరో 231చెక్కులు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు.ప్రజలు తమ నిబద్ధతను, చిత్తశుద్ధిని గమనించాలి అని కోరారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడైనా తన సంప్రదించవచ్చని తమ సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.తను అందుబాటులో లేని క్రమంలో ప్రజా భవన్ లో ప్రజలకు సేవ చేసేందుకు తమ టీం ఎల్లవేలలో అందుబాటులో ఉంటుంది అన్నారు. రాజేందర్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల బడ్జెట్లో వరంగల్ కి నిధులు రాలేదని బీజేపీ నాయకులు అనడం సిగ్గు చేటు అన్నారు. సాయంత్రం డి పి ఆర్ టెండర్ కి పిలుస్తున్న విషయం స్థానిక బీజేపీ నాయకులు తెలియదు అన్నారు.హన్మకొండ నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకుని వస్తే బీజేపీ పార్టీ వాళ్లకు కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.విమర్శించే నోర్లు పనులు చేసి నప్పుడు అభినందించే కనీస అవగాహన లేదు అన్నారు.మొదటి సారి ముఖ్యమంత్రి హోదాలో మహా నగరానికి రేవంత్ రెడ్డి దాదాపు 6 వేల కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, సుందరికరణ అంశాలపై చర్చలు జరిపారు.శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నియోజకవర్గ అభివృద్ధికొరకు దాదాపు 250కోట్ల నిధులు తీసుకుని రావడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు నాగరాజు, నెక్కొండ కిషన్, నాయకులు ఇనగాల రాంప్రసాద్, బంక సరళ, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మి రెడ్డి, దీపక్ రెడ్డి, శివాజీ, సయ్యద్ అఫ్సర్, హన్మకొండ తహసీల్దార్ విజయ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపుపై భూపాలపల్లి నియోజకవర్గానికి మొండిచేయి



మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్

**శాయంపేట జూలై 26 ప్రజా జ్యోతి :** ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాల్ పల్లి నియోజకవర్గానికి మొండి చేయి చూపారని 6 గ్యారెంటీల అమలు పై బడ్జెట్ కేటాయింపు పై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నెలకు 2500 సాయం కోసం కోటి మంది మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నారు అన్నారు.రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలు నీరుగార్చిందని, ఆత్మస్తుతి, పరనింద అన్న చందంగా ఉందని ఆక్షేపించారు.6 గ్యారంటీలు నీరు గారిపోయాయని, సంక్షేమం పడకేసిందని, అంతా అగమ్యగోచరంగా తయారైందని మండిపడ్డారు. బడ్జెట్లో గ్యారంటీల ప్రస్తావన లేదన్న ఆయన, ఎన్నికలప్పుడు గ్యారంటీల గారడీ, బడ్జెట్లో అంకెల గారడీ అని ఎద్దేవా చేశారు. ప్రజలను బురిడీ కొట్టించేందుకు, భ్రమలు కల్పించేందుకు చేసిన ప్రయత్నం అన్నారు. తిరోగమన బడ్జెట్ గా అభివర్ణించారు. కోటి మంది అక్కాచెల్లెళ్లకు శుభవార్త చెప్తారనుకుంటే నిరాశకు గురి చేశారని పేర్కొన్నారు. 4,000 పింఛన్ ఏమైందని పేదల ప్రభుత్వం, పేదల కోసం అని చెప్పుకునే అర్హత లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంపై విమర్శలు తప్ప, హామీల అమలుపై సర్కార్కు దృష్టి లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు తమదిగా చెప్పుకుంటున్నారని, గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని కూడా తమ అభివృద్ధిగా చెప్పుకునే ప్రయత్నం చేశారని వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలన కారణంగానే తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన ఉందని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి 3 రెట్లు పెరిగిందంటే తమ ప్రభుత్వ పని తీరు కాదా అని ప్రశ్నించారు. పదేళ్లలో పని జరగలేదని చెబితే ప్రజలు నవ్వుకోరా అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజాలవుతాయా అని అడిగారు. రైతు రుణమాఫీ విషయంలో దేవుళ్లపై ఒట్టు పెట్టి బడ్జెట్లో 15,479 కోట్లు మాత్రమే కేటాయించారని,ఏకకాలంలో 31 వేల కోట్లు ఎలా మాఫీ చేస్తారని ప్రశ్నించారు. కోతలు పెట్టడానికి నాటకాలు ఆడుతున్నారని రాహుల్, ప్రియాంక ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయని అన్నారు. నీటి పారుదలకు కేటాయింపులు తగ్గాయని ఫించన్లకు తక్కువ మొత్తం కేటాయించడమంటే కొత్త పింఛన్లు ఇవ్వబోరని వ్యాఖ్యానించారు. పీఆర్సీ ప్రస్తావన, నిధుల కేటాయింపు లేదని, 5 డీఏల గురించి నోరు విప్పలేదని, కొత్త ఉద్యోగులకు సరిపడా నిధులు లేవ అని అన్నారు. ఎక్సైజ్ పన్ను ద్వారా 7,045 కోట్లకు పైగా ఆదాయం పెంచుకుంటామని పెట్టారని, అంటే తాగుబోతు తెలంగాణ చేస్తారా అని ప్రశ్నించారు. మద్యంపై 14 వేల కోట్లు ఎక్కువగా సంపాదించాలని అనుకుంటున్నారా అని అడిగారు. ప్రజలపై పన్నుల భారం వేస్తామని బడ్జెట్లో చెప్పకనే చెప్పారని ఆరోపించారు. పన్నేతర ఆదాయం 35 వేల కోట్లు ఎలా వస్తుందని, భూములు అమ్ముతారా అని అడిగారు. రాష్ట్రంలోని భూములు అన్నీ అమ్ముతారని, భూముల అమ్మకానికి రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారు. కేంద్రం నుంచి నిరుడు 9729 కోట్ల గ్రాంట్లు వస్తే, ఇప్పుడు ఏకంగా 21,636 కోట్లు పెట్టారని, ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. అంతా అంకెల గారడీ చేశారని, చివరకు ఆదాయం రాక ఏదో పథకానికి కోతలు పెడతారని హరీశ్రావు ఆందోళన వ్యక్తం చేశారు. నగదుపై వడ్డీ ద్వారా 605 కోట్లు వస్తుందని పెట్టారని, నిరుడు 24 లక్షలు నెగెటివ్ వచ్చాయని గుర్తు చేశారు. ఈ ఏడాది అప్పులపై వడ్డీలు 17,729 కోట్లు, అసలు 13,117 కోట్లు కట్టాలని సీఎం, డిప్యూటీ సీఎం నెలకు 7000 కోట్లు కడుతున్నామని చెప్పారని ఆక్షేపించారు. గత ప్రభుత్వం పల్లెలకు మౌలిక వసతులు కల్పించలేదని చెబితే ఎవరైనా నమ్ముతారా అన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలల్లో 8 పైసలు కూడా పంచాయతీలకు ఇవ్వకపోగా, కేంద్రం నుంచి వచ్చిన నిధులు కూడా ఆపారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కూతాటి రమేష్ నమిత బాజీ అశోక్ బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అరికెళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్స్



**కొత్తగూడ,జులై26(ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రథమ వార్షిక బడ్జెట్స్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన చందంగా ఉన్నాయని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం నాడు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి నివాళి అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా రంగాల వారి కేటాయింపులు చేయలేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ ఉత్తరాది రాష్టాలకు,రాష్ట్ర ప్రభుత్వానికి హైదరాబాదు నగర అభివృద్ధికి మాత్రమే నిధులు ప్రకటన చేశారని అన్నారు. దేశం లో విద్య, వైద్యం రంగాల ప్రక్షాళన అవసరమని అందుకు బడ్జెట్లు కేటాయింపులు సరిగా లేవని అన్నారు. ఇటీవలి కేంద్ర బడ్జెట్ ఉత్తరాది రాష్ట్రాలకు వరాలు కురిపించినట్టు రాష్ట్ర బడ్జెట్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మూసి నదులపై మాత్రమే నిధుల కేటాయింపు సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ను గెలిపిస్తే నేటి బడ్జెట్ ఆ ప్రజలకు తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించిందని రవి అన్నారు. దేశంలో పెండింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపన ఉద్యోగ కల్పన విద్యారంగాన్ని అభివృద్ధి చేయటం లాంటి దీర్ఘ కాలిక లక్ష్యాలు ఈ బడ్జెట్స్ లో కనిపించడం లేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ పై తీవ్రంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో సైతం తీర్మానాన్ని చేసి తమ నిరసనను తెలియజేసిన అదే ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు వాస్తవిక అవసరాలకు తగ్గట్టుగా లేవని గుర్తించకపోవడం దురదృష్టకరం అన్నారు. కేంద్రం స్కిల్ డెవలప్మెంట్ పేరుతో, రాష్ట్ర 6 గ్యారంటీల చుట్టూ వార్షిక బడ్జెట్స్ తిరిగాయని శాశ్వత ప్రాతిపాదికన ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచే దిశగా ఈ బడ్జెట్స్ ప్లాన్ లేకపోవడం ప్రజా ద్రోహమేనని అన్నారు. దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా నిధుల కేటాయింపు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని అన్నారు.

సిపిఐ ఎంల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడు తూ జూలై 16న అకాల మరణం చెందిన పార్టీ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సంతాప సభను జూలై 28న ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దానిని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంగాల పాపయ్య చిత్తారి పాపయ్య ముద్రబోయిన కొమ్మా లు మాజీ ఎంపిటిసి ఎర్రక్క తోపాటు భద్రక్క రాజు సిద్ధార్థ అప్పారావు రామచంద్ర శ్రీరాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు....



## అక్రమ భవన నిర్మాణ అనుమతిని రద్దు చేయాలి

**నర్సంపేట/జులై/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళితరత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితప్రయాసంగాలజేఏసీ కో కన్వీనర్ దళితరత్నతడుగుల విజయ్ మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ దళిత రత్న అందే రవి డిపిఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల నర్సంపేట పట్టణంలో 121 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిగా 2011లో గుర్తించి అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ వాకేటికర్ణ ఆదేశాల మేరకు 121 హద్దులను నిర్ధారించిహద్దురాయినిసర్వే అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. 2011లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగింది. తరువాత రెవెన్యూ పోలీసు సిబ్బందికలసిగుడిసెలపై దాడులు చేసి గుడిసెలను కాళీ చేయించడం జరిగింది.దళిత మాదిగ గుడిశ వాసులపై 25 పోలీసులు కేసులు పెట్టడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి 121 లో కోటి రూపాయల అంబేద్కర్ భవన నిర్మాణానికి టెండర్ లక్ష రూపాయలు వేయడం జరిగింది. 121 లో సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. దానికి భిన్నంగా ఇటీవల 121 ప్రభుత్వ భూమిని 129 భూమిగా మున్సిపాలిటీ కమిషన్ నుండి భవన నిర్మాణానికి అనుమతులు పొందడం జరిగింది అట్టి అనుమతులను రద్దు చేయాలని మున్సిపాలిటీ అధికారులకు డిమాండ్ చేస్తున్నాం. మున్సిపాలిటీ ఆఫీసర్ నాగరాజు వినతి పత్రం అందజేయడం జరిగింది. త్వరలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దళిత ప్రయాసంగాలు చేసి ప్రతినిధి బృందం త్వరలో కలిసి 121 భూమిపై నివేదికను అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు,మంద ప్రకాష్ బోయిన్ నారాయణ శ్రీకాంత్ దామరసుధాకర్ ఇమ్మడిలల్లిచింతం సిద్ధా అరుణ్ రవి కుమార్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధ అమర జవాన్లకు సీకేఎం డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థుల ఘన నివాళులు,

**వరంగల్ 26 జూలై ప్రజా జ్యోతి:** భరత జాతి కార్గిల్ వార్ హీరోస్ సాహసాలను గుర్తు చేసుకుంటూ ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు దేశభక్తితో శుక్రవారం సి.కే.ఎం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ,సహచర సిబ్బంది మరియు సికేఎం ఎన్సిసి విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ జి శశిధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని నింపగలిగే కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని మన రక్షక బలగాలకు కృతజ్ఞతలను సవినయంగా సగర్వంగా తెలియజేయాలని అత్యంత ప్రతికూల వాతావరణం, ఎత్తయిన మంచు కొండలు, సహజ హిమగిరిల అవరోధాల నడుమ జరిగిన ఈ యుద్ధంలో మన వీర జవాన్లు జాతి కోసం ప్రాణాలర్పించడం మనందరికీ ఆదర్శం కావాలని భరతమాత స్వేచ్ఛ కోసం ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించ గలడం త్యాగానికే మరో నిర్వచనం గా నిలుస్తుందని అమర జవాన్లకు ప్రగాఢ నివాళులు అర్పిస్తూ జై జవాన్ జై కిసాన్ అని నినదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, శ్రీనివాస్ మరియు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పిక్ ఫర్టిలేజర్స్ ఆత్మీయ సమావేశానికి హాజరైన..

**హన్మకొండ, జులై26(ప్రజా జ్యోతి):** సేంద్రియ ఎరువుల ఉత్పత్తులపై హంటర్ రోడ్డులోని డిఎల్ కె బ్యాంక్వెట్ హాల్ లో స్పిక్ ఫర్టిలేజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ పంటల దిగుబడి పెంచడానికి, అధిక మోతాదులో కృత్రిమ వనరులైన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటం పరిపాటి అయ్యింది. పైర్లకు పోషకాలు అందించడంలో సమతుల్యత పాటించకపోవడం వల్ల నేల ఆరోగ్యం, ఉత్పాదకత తగ్గిపోవడం జరుగుతుంది. అంతే కాక రైతులు పురుగులను, తెగుళ్ళను, పోషక మూలకాల లోప లక్షణాలను గుర్తించడంలో సరైన అవగాహన లేక సస్యరక్షణ మందులను విచక్షణారహితంగా వాడటం వల్ల పండించిన పంటల్లో అధిక మోతాదులో రసాయన అవశేషాలు ఉండటం, పర్యావరణ కాలుష్యం వంటివి వాటిల్లడం జరుగుతోందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పిక్ మార్కెటింగ్ మేనేజర్ సత్యానారాయణ, మార్క్ఫెడ్ డీఎం శ్యామ్,రీజినల్ మేనేజర్ సుబాన్, డెవలప్మెంట్ మేనేజర్ సురేష్, సహకార సంఘుల సీఈఓలు, మార్క్ఫెడ్, ఒడిసెమ్మేస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం

తుంగతుర్తి జులై 26 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూ.33 వేల 124 కోట్లు కేవలం దళితుల సంక్షేమం కోసమే కేటాయించడం హర్షించదగ్గ విషయమని, అందుకు తెలంగాణ యావత్ దళిత సమాజం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం అన్నారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో దళితుల స్వావలంబనకు బడ్జెట్ ప్రవేశ పెట్టడంపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి బడ్జెట్లో సరైన కేటాయింపులు చేయకపోగా, ఆర్బాటలు అంకెల గారితో కేసీఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మీరు చేసిన 6 లక్షల 71వేల 757 కోట్ల అప్పులకు రుణాలు చెల్లిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం



ప్రజాభీష్టం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రంగానికి అధిక నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయల కేటాయించడం తో తెలంగాణలో దళితుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మద్దిరాల మండల అధ్యక్షులు రాగరి మల్లేష్ ఎన్నిక.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాగిరి మల్లేష్ గురువారం మండల కేంద్రంలోని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలియజేశారు.ఫోటోగ్రాఫర్ వృత్తి ఎంతో నైపుణ్యంతో చేస్తే సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.మండల అసోసియేషన్ సభ్యులకు ఏ చిన్న కష్టం వచ్చినా ముందుండి తన వంతు సమస్య తీరేంతవరకు అంతవరకు ఉంటానని అన్నారు.ఫోటోగ్రాఫర్ జీవితాలు చిన్నాభిన్నమవుతున్న పెరుగుతున్న రేట్లకు తట్టుకొని సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాచమల్ల సంతోష్,కోశాధికారి తాళ్లపల్లి నారాయణ,ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్,గౌరవ అధ్యక్షులు చిలువేరు వెంకన్న,జంపాల అశోక్,రాంపాక రామలింగం,చిలువేరి చంద్రయ్య,తాళ్లపల్లి శివకృష్ణ,సభ్యులు ప్రభాకర్,రామలింగయ్య,వెంకన్న,బోలాగని యాకస్వామి సంతోష్,నారాయణ,శివకృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడ కు ప్రతి ఒక్కరూ సహకరించాలి - ఎమ్మెల్యే బిఎల్ఆర్

**ఆగస్టు 15 తరువాత నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ కనిపిస్తే కేసులే అధికారులతో కలిసి వ్యాపారులకు వినతి చేసిన ఎమ్మెల్యే**

మిర్యాలగూడ, జులై 26,( ప్రజా జ్యోతి ): ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని మార్కెట్ కూడళ్లలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యే





బిఎల్ఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లను నియంత్రించేందుకు కదిలారు. దానిలో భాగంగా పట్టణంలోని ప్లాస్టిక్ కవర్లను విక్రయించే హోల్ సేల్ వ్యాపారులను, పలు రకాల వ్యాపారాలు నిర్వహించే దుకాణాలకు వెళ్లి పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నియంత్రించాలని కోరారు. ఆగస్టు ఒకటి నుండి ఏడో తారీఖు వరకు ఉన్న ప్లాస్టిక్ కవర్లన్నిటిని తీసివేయాలని 7 నుండి 15 తారీకు వరకు అధికారులు తనిఖీలు చేపడతారని తెలిపారు. ఆగస్టు 15నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లు కనిపించకూడదని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ప్లాస్టిక్ కవర్ల నిషేధ ఉద్యమంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా భాగస్వామ్యం కావాలని కోరారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీహార్ తరహాలో 46% అమలు చేయాలి...

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్...

దేవరకొండ, జులై 26(ప్రజా జ్యోతి )

దేవరకొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మహనీయుల ఆశయ సాధన కు కృషి చేస్తూ మహనీయులకు శ్రద్ధాంజలి



ఘటిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సర్దార్ సర్వాయి పాపన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతోమంది మహనీయులను స్మరించుకుంటూ ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...ఎలక్షన్ మేనిఫెస్టోలో రాజకీయ పార్టీలు అధికారంలో రావడానికి బీసీ డిక్లరేషన్ స్వయంగా పార్టీ అధిష్టాన నాయకులు ప్రకటించగా బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీ జనాభా ప్రాతిపాదికన బీహార్ తరహాలో 46% స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాలలో చట్ట రూపంలో అమలుచేసి బీసీలకు న్యాయం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, ముసిని సత్యం,గౌరోజు బ్రహ్మాచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ,సయ్యద్ అజ్మతుల్ల, కూరెళ్ళ రామకృష్ణ చారి, ఏరువ కృష్ణ, ముసిని వీరయ్య, ఎంకలి యాదయ్య గౌడ్, కొండోజు లక్ష్మీనారాయణ చారి, తిరందాసు వెంకటేశ్వర్లు,కొప్పెర శీను తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు శూన్యం.

కొండమల్లేపల్లి,జూలై 26, ప్రజాజ్యోతి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ముందు తెలంగాణ రాష్ట్ర 2024-25 వార్షిక బడ్జెట్ పాత్రలను దగ్ధం చేయడం జరిగింది.అనంతరం కేటాయించింది ఇది ప్రస్తుతం 21.2092 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏమాత్రం అభివృద్ధి కాదని ఎస్.ఎఫ్.ఐ భావిస్తుంది. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్




వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని , అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా గత బడ్జెట్లో విద్యారంగానికి 21.389 కోట్ల రూపాయలు మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. వెంటనే ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు జై చరణ్, ఇద్ధి రాములు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శివాలయం వద్ద ముగిసిన వేలం పాటలు - ఆలయానికి 10.35లక్షల ఆదాయం రాబడి

మిర్యాలగూడ, దామరచర్ల, జులై 26,( ప్రజా జ్యోతి ): దామరచర్ల మండలంలోని ప్రసిద్ధి చెందిన వాడపల్లి సంగమ క్షేత్రంలో లోని మీనాక్షి అగస్తీశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం పలు విక్రయాలకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలు ముగిసాయి. ఆగస్టు 1వ తారీకు నుండి వచ్చే ఏడాది జులై 31వరకు సంవత్సరం కాలం పాటు ఆలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు,పులిహోర ప్రసాదాలు విక్రయించేందుకు గాను బహిరంగ వేలం పాటల నిర్వహించగా 22 మంది డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొన్నారు. కాగా దామరచర్ల కు చెందిన నన్నేబోయిన రాజు కొబ్బరికాయలు విక్రయించేందుకు 5 లక్షల, 60 వేలకు పాట దక్కించుకోగా, లడ్డు పులిహోర విక్రయాల కోసం దామరచర్ల కు చెందిన కాచిరాజు నాగేశ్వరరావు 4 లక్షల75వేల రూపాయలకు పాట దక్కించుకున్నారు. దేవాలయ అనువంశిక ధర్మకర్త, చైర్మన్ కొందుటి సిద్దయ్య, మేనేజర్ కె. మృత్యుంజయ శాస్త్రి, సిబ్బంది అనిమిరెడ్డి వరలక్ష్మి, లలిత, తిరుమల్ రెడ్డి, బ్రహ్మం, సర్వయ్య,




పూజారులు సాంబశివరావు, తరుణ్, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల కు వ్యాధులు ప్రభలకుండా,పట్టణ అభివృద్దే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు

భువనగిరి,జులై 26(ప్రజాజ్యోతి)

స్వచ్ భారత్,మిషన్అభియాన్ లో భాగంగా ఫ్రైడే డ్రై డే సందర్భంగా,భువనగిరి పట్టణం లోని పలు వార్డుల్లో అధికారులతో కలిసి తిరుగుతూ,ప్రజలకు, పరిశుభ్రత



పై,అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు.దోమల వల్ల డెంగు మలేరియా,వ్యాధులు ప్రభలకుండా ప్రతి రోజు అన్ని వార్డులు తిరుగుతూ. ఎక్కడ సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కారం చేస్తున్నామని అన్నారు.అలాగే దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని,అన్నారు.పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పరిశుభ్రత పాటించాలని కోరారు.పట్టణం లో ఎటువంటి సమస్య ఉన్న నేరుగా తన



వద్దకు రావాలని సూచించారు.అనంతరం చెట్లను నాటి పూల మొక్కలను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి వార్డు కౌన్సిలర్ కుశంగుల రాజు ఎల్లమ్మ,డాక్టర్,వంశీ కృష్ణ.ఆర్ ఎంపీ బషీర్,ఆశ వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు

## కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ

కోదాడ టౌన్ జూలై 26 (ప్రజా జ్యోతి)

కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ను ఆర్డీఓ సిహెచ్ సూర్య నారాయణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల లో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.విద్యార్థుల,హాజరు, ఉపాధ్యాయుల హాజరు, రికార్డులు రిజిస్టర్ లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పాఠశాల లో భౌతిక వసతుల కల్పన కు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి హెచ్.ఎమ్ మారుకోండేయా,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బడుగుల సైదులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్

భువనగిరి,జులై 26(ప్రజాజ్యోతి)

కాంగ్రెస్,సేవాదళ్ ఆధ్వర్యంలోకార్గిల్ విజయ్ దివస్ నిర్వహించడం జరిగింది అమరవీరుల చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు పూల దండ వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,మాట్లాడుతూ ఇది భారతదేశ,చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు కార్గిల్ యుద్ధంలో,దేశం కోసం తమ ప్రాణాలను,త్యాగం చేసిన భారత సైనికులు ధైర్య సాహసాలకు నివాళులు అర్పిస్తున్నామని అన్నారు పాకిస్తాన్ పై దేశం సాధించిన విజయాన్ని కూడా గుర్తు



చేస్తుందని వారు తెలిపారు అలాగే పీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ,దేశం కోసం సరిహద్దుల్లో ప్రతికూలన పరిస్థితులు ఎదురుకుంటూ తమ ప్రాణాలను తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజల కోసం రక్షణగా,నిలుస్తూ తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశం కోసం కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు అందరు కూడ నివాళులు అర్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బర్రె జహంగీర్, ఈరపాక నర్సింహా దేవరకొండ నర్సింహా చారి పడిగేలా ప్రదీప్,బిస్కుంట్ల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం

తుంగతుర్తి జులై 26 ( ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో మండలంలో సొసైటీ కింద 507 మంది రైతులకు గాను రూ.2,48,98,197 కోట్లు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి



డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ... కొత్తగా రుణం తీసుకోవాల్సిన రైతులకు ఎకరానికి రూ.45 వేల చొప్పున రూ.1.50 లక్షల వరకు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీదు, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, ఈదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ, చాంప్ల నాయక్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## చాయ్ లవర్ బెల్లం టీ స్టాల్ ని ప్రారంభించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు భగత్ కుమార్

కొండమల్లేపల్లి,జూలై 26,ప్రజా జ్యోతి:

కొండమల్లేపల్లి మండలకేంద్రము లో శుక్రవారం రోజు సాగర్ రోడ్ చౌరస్తాలో చాయ్ లవర్ బెల్లం టీ స్టాల్ ని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ప్రారంభించరు. మాజీ శాసనసభ్యులు భగత్ కుమార్ మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తన సొంత కాళ్లపై యువకులు నిలబడాలని ఒక గొప్ప సంకల్పంతో స్వయం ఉపాధి కల్పించుకొని చాయ్ లవర్ బెల్లం



టీ స్టాల్ ని ఏర్పాటు చేసుకున్నటువంటి దోటి గణేశ్ ని అభినందిస్తూ, వారికి ఆ దేవుడు ఆశీర్వదించాలని, నాణ్యమైన చాయిని ప్రజలకు సరసమైన ధరలకు అందించి ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ, బిఆర్ఎస్ పెద్దవూర మండల అధ్యక్షులు రవి నాయక్ , మైనార్టీ అధ్యక్షులు ఎస్కే సిరాజ్ , మాజీ ఎంపిటిసి చంద్రమౌళి, మాజి సర్పంచ్ మెండే సైదులు యాదవ్ , శివాజీ శర్మ , పగిల్ల రమేష్,గిరి, తిరుపతిరావు, ఫణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లెఫ్ట్ ఓవర్ పదోన్నతుల లోను రోస్టర్ కమ్ మెరిట్ పాటించాలి - బంజారా ఉద్యోగుల సంఘం

మిర్యాలగూడ, జులై 26,( ప్రజా జ్యోతి ):

విద్యాశాఖలో మిగిలిన పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఆయా పోస్టులలోనూ అడక్వాసి ద్వారా ఎంపికై ఇతర పోస్టులకు వెళ్ళిన వారి స్థానంలో ఆయా రిజర్వేషన్ వర్గాల వారికే కేటాయించాలని, రోస్టర్ కమ్ మెరిట్ అమలు పరచాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ విద్యాశాఖ అధికారులను కోరారు.శుక్రవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లెఫ్ట్ ఓవర్ పోస్టులు రెండు వేల వరకు ఖాళీగా వున్నాయని అన్ని పోస్టులలో నిబంధనలు పాటించాలని సూచించారు.కొన్ని జిల్లాలలో లెఫ్ట్ ఓవర్ పోస్టులలో



అడక్వాసినీ విస్మరిస్తున్నట్లు తెలుస్తుందని చెప్పారు.దాంతో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసిందనీ ఏ వర్గానికి అన్యాయం జరగకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మెరిట్ కమ్ రోస్టర్ లో అందరికీ రిజర్వేషన్ ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల,లాలు,మోతీలాల్,శ్రీను, సైద తదితరులు వున్నారు.

## 3 వ రోజు సిడబ్ల్యుసి గోదాం ఎదుట ధర్నా.

చివ్వెంల జూలై 26(ప్రజాజ్యోతి):కాటన్ బిల్స్ ను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక లారీలను అనుమతిని ఇవ్వాలని సూర్యాపేట లారీ యజమానుల సంఘం అధ్యక్షులు అనంతల కృపాకర్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని బలరాం నాయక్ తండలోని సి డబ్ల్యు సి గోదాం ఎదుట సూర్యాపేట లారీ యజమానుల సంఘం సభ్యులు నిర్వహిస్తున్న ధర్నాను శుక్రవారం వంాఢే వంో జు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఇతర రాష్ట్రలకు చెందిన లారీలకు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన లారీలను తక్షణమే లోడింగ్ అవకాశం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.స్థానిక లారీలకు లోడింగ్ అవకాశం కల్పించేంతవరకు గోడౌన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు మాకు లోడింగ్ పెట్టేవరకు ఇతర రాష్ట్రాలలో లారీలను గోడౌన్ లోపలికి అనుమతి ఇవ్వమని హెచ్చరించారు ఎగుమతులు ఎగమాతులు లేక ఇబ్బంది పడుతున్న మాకు వెంటనే లోడింగ్ చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండు సంతోష్,కోశాధికారి అనంతుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎల్గూరి రాంబాబు గౌడ్,వీరస్వామి,సహాయ కార్యదర్శి ఆవిరే మల్లేష్ వర్మ,రాచకొండరాములు,సంయుక్త కార్యదర్శి పిన్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తయారుచేసిన ఆహార పదార్థాల పరిశీలన





**కోటగిరి, జూలై 26, ప్రజా జ్యోతి.** పోతంగల్ మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించటం జరిగింది. ఈ సందర్శన యందు వంటగది, విద్యార్థులకు తయారు చేసిన ఆహార పదార్థాలు పరిశీలన చేయటం జరిగింది, విద్యార్థులందరికి కాలానుగుణంగా వచ్చే వ్యాధులు మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహనా కలిగించటం జరిగింది ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాల పరిశుభ్రత కాపాడాలని అందరికి ఈ విషయాలు తెలియ చేయాలని విద్యార్థుల ద్వారా సమాజం నందు అవగాహన కలిగించ వచ్చునని విద్యార్థులకు తెలియ చేయటం జరిగింది ఈ కార్యక్రమం నందు హెడ్ మాస్టర్ సాయిలు , సూపర్ వైసర్ సాయికుమారి , స్థానిక ఆరోగ్య కార్యకర్త గౌరి దేవి , ఆశ నాగమణి పాల్గొన్నారు, విద్యార్థులకు సీసనల్ వ్యాధులు మరియు కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగించటం జరిగింది, కళాశాల, పాఠశాల విద్యార్థులు అందరు ప్రతి రోజు పొడి దుస్తులు ధరించటం వలన పొరపాటున చర్మ వ్యాధులు రావు అని తడి దుస్తులు ధరించటం వలన తరచుగా ఆరోగ్య సమస్యలు, చర్మవ్యాధులు రావటం జరుగుతుంది అని తెలియ చేయటం జరిగింది ప్రతి రోజు అందరు కాచి చల్లార్చిన నీటిని సేవించటం వలన టైఫాయిడ్, పచ్చకామెర్లు, అతిసారా, వాంతులు, వీరేచనాల సమస్యలు రావు అని అవగాహనా కలిగించటం జరిగింది పాల్గొన్నారు, ప్రతి రోజు విద్యార్థులు ఆహారం తినేటప్పుడు ఆహార పదార్థాల పైన ఈగలు, దోమలు వాలకుండా చూసుకోవలని తెలియ చేయటం జరిగింది,ఈ వర్ష కాలం తో పాటు బయట ఎల్లప్పుడూ చిరు తిండ్లు తినకూడదు అని తెలియ చేయటం జరిగింది.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలు









**బోధన్,జూలై 26 (ప్రజా జ్యోతి):** ఎంతోమంది ప్రాణత్యాగ ఫలమే కార్గిల్ యుద్ధ విజయం అని ఆర్ డి ఓ అంబాదాస్ రాజేశ్వర్ అన్నారు.శుక్రవారం బోధన్ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గత 25 సంవత్సరాల క్రితం ఎంతో మంది జవాన్లు ప్రాణాలు త్యాగం చేసి దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారన్నారు.1999లో పాకిస్తాన్ సైనికులు, ఉగ్రవాదులు భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని పాక్ చేసిన ప్రయత్నాన్ని ఆపరేషన్ విజయ్‌తో కార్గిల్ నుంచి పాక్ సైనికులను తరిమికొట్టారన్నారు.అప్పటి అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ ఈ రోజుతో రజతోత్సవం జరుపుకున్నామన్నారు.ఇలాంటి కార్యక్రమాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీరులను స్మరించుకోవాలన్నారు. యువతలో చిన్నతనం నుంచి దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సైనికుల పరాక్రమం ప్రేరణాదాయకం అని వారి త్యాగం నిత్యం స్మరణీయం అని అన్నారు.దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ,తమ ప్రాణాలకు తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ, దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన దేశ సైనికుల పోరాటం అసామాన్యం,అనితర సాధ్యం అన్నారు.దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవానులకు ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు.అలాగే బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలలో ప్రసంగించారు. అలాగే విధి నిర్వహణలో మృతి చెందిన గంగ ప్రసాద్ చిత్ర పటనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అలాగే వారి తల్లిదండ్రులను సన్మానించారు.కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలలో నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస,దేశభక్తి గేయాల పోటీల్లో మొదటి,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.అనంతరంఎన్ సిసి క్యాడేట్లతో బోధన్ డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారీ ర్యాలీగా వచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్,బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్,జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి ఎస్.కె.రసూల్ బి,సిడిపిఓ జానికి,మాజీ కెప్టెన్ వై.శ్రీనివాస్,ఎన్ సీసీ లెఫ్టినెంట్ లు డాక్టర్ వి.నర్సింహులు, నాగేశ్వరరావు,శైలు, అధ్యాపకులు,ఎన్ సీసీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఖర్జూర మొక్కలను చెరువు కట్టకు నాటే కార్యక్రమం



**కోటగిరి, జూలై 26, ప్రజా జ్యోతి.** ఈత ఖర్జూర చెట్ల పెంపకం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన కల్లు శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో రాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివార్ల సంఘ రాష్ట్ర కార్యదర్శి ఏ విటల్ గౌడ్ ఆధ్వర్యంలో రాంపూర్ చెరువు కట్ట పైన ఈత ఖర్జూర మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా ప్రొ ఎక్సైజ్ సి ఐ పవన్ గౌడ్ ఎస్సై రామ్ కుమార్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు అనంతరం గీతా కార్మికులు ఈత ఖజురా 500 మొక్కలను నాటడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బోధన్ ఎక్సైజ్ సి ఐ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన వన మహోత్సవం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు గీత కార్మికులు చెరువు కట్టలపై ఈత ఖర్జూర చెట్ల పెంపకం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన కల్లు ఇవ్వటానికి ఉపయోగపడుతుందని అన్నారు గీతా పని వాళ్ళ సంఘం గ్రామాలలో గీతా కార్మికుల చైతన్యం చేస్తూ వనం పెంపకం చేస్తున్న గీతా సంఘం నాయకులకు అభినందించారు ఉపాధి హామీ చట్టం ద్వారా గీత కార్మికులు ఖర్జూరా ఈతవనాన్ని పెంచితే ఒక్క చెట్టుకు 5 రూపాయలు మెంటెనెన్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాంపూర్ ఫీల్డ్ ఆఫీసర్ టి ఎఫ్ టి కార్మికులు రాజా గౌడ్, తాటికొండ సురేష్ గౌడ్, గీతా పని వాళ్ళ సంఘం మండల కమిటీ నాయకులు బి వెంక గౌడ్, కొత్తపల్లి శ్రీధర్ గౌడ్, బి పండగ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, యాదగిరి గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు ఆగస్టు నెల నుండి ఇస్తానన్న జీవనభృతిని స్వాగతిస్తున్నాం

– తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ)

– పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికులకు పెన్షన్ – బి భూమన్న



**నిజామాబాద్ జూలై 26 (ప్రజా జ్యోతి):** నిజామాబాద్ పట్టణ కేంద్రంలో గాయత్రీ నగర్ లో హనుమంతు భవనంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యూ) లితెలంగాణ ప్రగతిలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. బి. భూమన్న లి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీడీ కార్మికులందరికీ 4000 వేల రూపాయలు చేయూత పథకం కింద జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయినా జీవన భృతి ఇయ్యకపోవటంతో ఎప్పుడు ఇస్తారు అని ఎదురు చూస్తున్న కార్మికులకు నిరాశనే ఎదురయింది బీడి పరిశ్రమ సరిగా నడక పని లేక పని దినాలు లేక కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు ఇటువంటి తరుణంలో పోరాటం తప్ప వేరే మార్గం లేదని భావించిన తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రకాల బీడీ కార్మికులకు మరియు ప్యాకింగ్ కార్మికులకు నెలసరి వేతన ఉద్యోగస్తులకు, చాటన్ బట్టి వాళ్ళు, క్లర్క్ మరియు బీడీ కమిషన్ దారులందరికీ ఎలాంటి ఆంక్షలు లేని చేయూత పథకం కింద జీవన భృతి 4000 వేలు ఇవ్వాలని మా యూనియన్ రాష్ట్ర కమిటీ జూలై నెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు తెలంగాణలో గల అన్ని జిల్లా కేంద్రాలలో కార్మికులతో ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి కలెక్టర్ల ద్వారా యూనియన్ తరపున మెమోరండంతో పాటు కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంపించడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో వేలాది మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు. మా యూనియన్ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రమంత్రి సీతక్క గారు ఆగస్టు నెల నుండి చేయూత పథకం కింద జీవన భృతి ఇస్తామని ప్రకటించారు.ఈ ప్రకటనను మా యూనియన్ తరపున మేము స్వాగతిస్తున్నాం. మంత్రి గారుచ్చిన హామీ మేరకు ఆగస్టు నెల నుండి ఎలాంటి ఆంక్షలు లేని జీవనభృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న లేనట్లయితే మరో ఉద్యమానికి అవసరమైతే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేయవలసి వస్తుందని తెలియజేసారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు ఎం శివకుమార్,లక్ష్మి,మాధురి కే లక్ష్మి, కనకవ్వ, అనిత లావణ్య,లింగం యమున,లాస్య జ్యోతి.తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పైన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**నిజామాబాద్, జూలై 26 ప్రజా జ్యోతి (బ్యూరో):** ఐఏఎస్ అధికారిని గత ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా పలు కీలకమైన పదవులను చేపట్టిన స్మిత సబర్వాల్ దివ్యాంగుల పైన చేసినటువంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిజామాబాద్ జిల్లా తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షుడు బద్ద సాయిలు, ప్రధాన కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా కమిటీ తరఫున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... దివ్యాంగుల పట్ల చిన్నచూపు చూస్తూ స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని దివ్యాంగులను సమాజంలో సకలాంగులతో సమానంగా చూడాలని తమపై అనుచితమైన వ్యాఖ్యలను చేయడంవలన వికలాంగుల మనోభావాలను దెబ్బతీసిన వారు అవుతారని వెంటనే స్మిత సబర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దివ్యాంగు లందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు ఉద్యోగంలో నుండి వెంటనే స్మిత సబర్వాల్ ను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తాళ్ల జ్యోతి, పి జ్యోతి,ఏ రాజు, అఫ్రోజ్, ఏ లక్ష్మి, సునీత షిండే, రజిత, కర్క సురేష్, ఏ రమేష్, అఖిల్ కుమార్, చంద్రమోహన్, శేఖర్ ,రాజమల్లు, రవి, భరత్,ఈ రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ నుండి నిర్మించుకున్న వారికి 75 మంది లబ్ధిదారులకు

# డబుల్ బెడ్ రూమ్ల ఒక బిల్లు చెక్కుల పంపిణీ

– మాజీ స్పీకర్, బాన్స్వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి



**కోటగిరి జూలై 26, ప్రజా జ్యోతి.** బాన్సువాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి మంజూరైన బిల్లుల చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ,కోటగిరి మండల కేంద్రం ఏ ఎస్ ఫంక్షన్ హాల్లో మరియు బాన్సువాడ పట్టణంలోని పోచారం గారి నివాసంలో జరిగిన ఈ బిల్లు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు , మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు.ఈసందర్భంగా పోచారం గారు మాట్లాడుతూ. రాష్ట్రంలో అత్యధికంగా 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు అయిన ఏకైక నియోజకవర్గం బాన్సువాడ.ఇందులో 4000 ఇళ్ళను కాంట్రాక్టర్ల ద్వారా నిర్మిస్తే, మిగతా 7000 ఇండ్లను లబ్ధిదారులు స్వంతంగా కట్టుకున్నారు. స్వంత స్థలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు కట్టుకునే జీవో ఈరోజుకు కూడా రాష్ట్రంలో లేదు. అయినా మొండి ధైర్యం, పేదలకు స్వంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో బాన్సువాడ నియోజకవర్గంలో నేను మొదలు పెట్టాను. పేదలు కట్టుకుని సంతోషంగా ఉన్నారు.డబుల్ బెడ్ రూం ఇళ్ళకు సంబంధించిన బిల్లులు గత ప్రభుత్వంలో 93 శాతం వచ్చాయి.ఇంకా కేవలం ఇరవై కోట్ల రూపాయలు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. నేను కాంగ్రెస్ పార్టీలో చేరే రోజు కూడా బాన్సువాడ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూం ఇళ్ళకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరాను. రైతులకు రుణమాఫీ అమలు జరుగుతున్న కఠిన పరిస్థితులలో కూడా ప్రస్తుతం ఎనిమిది కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.బిల్లులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు. కొద్ది రోజుల్లోనే మిగితావి కూడా వస్తాయి. లబ్ధిదారులకు అందిస్తాం.గత పదేళ్ళలో బాన్సువాడ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది. ఇంకా కొన్ని పనులు మధ్యలో ఉన్నాయి. నేను రిటైర్ అయ్యే లోపు మొదలు పెట్టిన పనులు పూర్తి చేసి ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడమే నా ఆశయం. పార్టీ మారే రోజు కూడా నాకు మంత్రి పదవి అవసరం లేదు, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వమని కోరాను. ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. పార్టీ మారడంలో నాకు ఎలాంటి స్వార్థం లేదు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారాను. ఈ కార్యక్రమంలో కోటగిరి పోతంకల్ ఉమ్మడి మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కౌంటర్‌ని తనిఖీ చేసిన అడిష్ నల్ కలెక్టర్




**బోధన్,జూలై 26 (ప్రజా జ్యోతి) :** బోధన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల కౌంటర్ ను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ) అంకిత్ తనిఖీ చేశారు.ఆన్లైన్ లో వచ్చే సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి ఎల్ పి ఓ మధుకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్,పంచాయతీ రాజ్ ఏ ఈ సాయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు



**ఆర్మూర్ జూలై 26 (ప్రజా జ్యోతి )** ఆర్మూర్ దోబీ ఘాట్ దగ్గర శుక్రవారం ఓ కారు బీభత్సం సృష్టించింది. ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంతో ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న నరేష్ అనే వ్యక్తి ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి నాగేష్ ను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లింది. ఆర్మూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.కాగా మృతుడు తో పాటు ఉన్న వ్యక్తి సీరియస్ గా ఉన్న వ్యక్తి నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా సమాచారం....

## కౌమార దశలో వచ్చే మార్పులపై అవగాహన

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 26 :** విద్యార్థులకు కౌమార దశలో




వచ్చే మార్పులపై అవగాహన కార్యక్రమాన్ని వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రెంజల్ మండలంలోని కూనేపల్లి మరియు తాడిబిలోలీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ రాజశేఖర్ రజితలు కౌమార వ్యాధిపై విద్యార్థులకు జాగ్రత్తలను తెలిపారు. రక్తహీనత, హెచ్ఐవి, వ్యక్తిగత పరిశుభ్రతలతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంకు అపూర్వ స్పందన

**నిజామాబాద్, జూలై 26 ప్రజా జ్యోతి (బ్యూరో):** శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత గుండె పరీక్షలు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కు అపూర్వ స్పందన లభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ తెలిపారు ఇట్టి కార్యక్రమం ప్రభుత్వ వైద్యశాఖ మరియు అపోలో హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ అమోల్ గుప్తా వైద్య బృందం నేతృత్వంలో టు డి ఎకో ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు మొత్తం 2డి ఎకో పరీక్షలకు 156 మంది చిన్నారులు హాజరయ్యారని, ఆపరేషన్ చేయవలసిన చిన్నారులు 53 మంది అని, ఇతర పరీక్షలకు అవసరమయ్యే చిన్నారులు 21 మందిఅని, ఫాలో




అవసరమయ్యే చిన్నారులు 26 మందిని ఇతర గుండె జబ్బు లేని చిన్నారుల సంఖ్య 56 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, నోడల్ అధికారి డాక్టర్ సామ్రాట్, మేనేజర్ సచిన్ ,ఆర్ బి ఎస్ కే డాక్టర్ అరవింద్, ఫణీంద్ర, వెంకటేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని యువకుడి మృతి

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 26 :** మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు నీల గ్రామానికి చెందిన లక్ష్మణ్(22) అనే యువకుడు ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి చిన్న సాయిలు తెలిపిన వివరాలు



ఫిర్యాదు మేరకు మద్యానికి బానిసై మద్యం మత్తులోనే ఉరివేసుకొని ఉంటాడని ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతి దేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట

* కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి
* కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** బడ్జెట్ లో 25 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించిందని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల ఆత్మ శాంతించాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రైతులకు ఏక కాల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టగానే స్టేషన్ మొత్తం ఉండకుండా బయటకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బడ్జెట్ పై కానీ, కాంగ్రెస్ గురించి గానీ మాట్లాడే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి బడ్జెట్లో ఒక రూపాయి నిధులు కూడా కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అట్టడుగు వర్గాలకు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయన్నారు.ఈ సమావేశంలో శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, ఎద్దు రాజు, సీతా బాల్, సోహెల్, సాయి కుమార్, బైరీ శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన నిన్న జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 7.3% నిధులు కేటాయించడానికి నిరసనగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యారంగ పరిస్థితుల గురించి ఏమాత్రం అసెంబ్లీలో చర్చ చేయకుండా ఇష్టానుసారంగా నిర్వహించిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులు 7.3% ఏమాత్రం సరిపోవు అని వారు అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే బడ్జెట్లో నిధుల కొరత పెట్టి సంపన్నులకు ఊడిగం చేస్తుంది అని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన్న నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల విడుదలలో కోత పెట్టింది అని కేంద్ర బిజెపి తెలంగాణకు సున్న నిధులు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కొరత పెడుతుంటే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఫీజురియంబర్స్మెంట్ కు నల్లబోర్డు మీద రాసే చాకుపీసులకు సరిపోతాయని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తుల అభి , లక్ష్మణ్, అజయ్ అరుణ్ నవీన్ కుమార్ నరేష్ పాల్గొన్నారు

## అద్భుతంగా ఆడి తెలంగాణ పేరు నిలబెట్టాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** బాగా ఆడి తెలంగాణా తో పాటు తల్లి దండ్రుల పేరును నిలబెట్టాలని తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫాల్గుణ క్రీడాకారులకు సూచించారు. ఆగష్టు ఒకటవ తేదీ నుండి కర్ణాటక లో జరిగే జూనియర్ నేషనల్ గర్ల్స్ ఛాంపియన్ షిప్ కొరకు తెలంగాణా లోని వివిధ జిల్లాల నుండి ఫుట్బాల్ క్రీడాకారుల ఎంపిక, శిక్షణ శిభిరం శుక్రవారం తో ముగిసింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. గెలుపోటములు పక్కన బెట్టి ఆటను ఆస్వాదిస్తూ ఆడాలని సూచించారు. మనసు ను ఆటపై కేంద్రికరిస్తే విజయం మీ సొంతం అవుతుందన్నారు. శిభిరం లో మీరు నేర్చుకున్న ఆటను తెలంగాణ రాష్ట్రం, మీ తల్లి దండ్రులు పేరు నిలబెట్టేలా ఆడాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, బయట ఆహారాన్ని, నీటిని అవాయిడ్ చేయాలని సూచించారు.. శిక్షణ శిభీరాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు సిద్దిపేట అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ అక్బర్ నవాబ్,మరో కోచ్ వినోద్ లను అలాగే సిద్దిపేట అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాలసాయిరాం మాట్లాడుతూ జాతియ స్థాయి టోర్నమెంట్ లోపాల్గొనే తెలంగాణా జట్టును సిద్దిపేట లో ఎంపిక చేయడం గర్వాంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు చొరవతోనే సిద్ధిపేటలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు జరిగిందన్నారు. దాని ఫలితం మనం ఈరోజు చూస్తున్నామన్నారు. కర్ణాటక లో జరిగే టోర్ని లో బాగా ఆడి తెలంగాణా పేరు నిలబెట్టాలన్నారు. ఈ ఫుట్బాల్ శిభిరం లో రాష్ట్ర వ్యాప్తంగా 74 మంది ఫుట్బాల్ క్రీడాకారులు పాల్గొనగా రెండు శేషన్స్ లో 22 మంది క్రీడాకారులను జాతీయ స్థాయి టోర్నమెంట్ లో అడేందుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కృష్ణ మూర్తి,సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, సభ్యులు సాజిద్, హరిశ్

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**చిన్నకోడూర్,జూలై 26(ప్రజా జ్యోతి):** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొప్పదండి విద్యాసాగర్.బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సురగొని శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో కుల గణన చేసి బిసి రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని .వెంటనే అమలు చేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 42 శాతానికి పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సంపత్, బీజేవైఎం మండల అధ్యక్షులు మాతంగి నాగరాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అక్కి సంతోష్ కుమార్, రాళ్ల బండి విష్ణుమూర్తి ,ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, మహేష్, బిజెపి పార్టీ నాయకులు పరశురాములు, బాల్ నర్స, బీజేవైఎం నాయకులు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట

* కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి
* కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుంచనకోట కృష్ణ గౌడ్



**రాయపోల్ జులై 26 ప్రజాజ్యోతి :** బడ్జెట్ లో 25 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించిందని రాయ పోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చుంచనకోట కృష్ణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు ఘన నివాళి అర్పిస్తున్నామ న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టగానే సెషన్ మొత్తం ఉండకుండా బయటకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బడ్జెట్ పై కానీ, కాంగ్రెస్ గురించి గానీ మాట్లాడే అర్హత లేదన్నారు. కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి బడ్జెట్ లో ఒక రూపాయి నిధు లు కూడా కేటాయించకపోయిన ఒక్క మాట మాట్లాడని కేసీఆ ర్ రాష్ట్ర బడ్జెట్ పై అన్ని వర్గాలను విస్మరించిన బడ్జెట్ అంటూ విమర్శలు చేయడం సరి కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడానికే రాష్ట్ర ఆదాయం సరిపోవడం లేదు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కపెడుతూ సంక్షేమం అభి వృద్ధిని కొనసాగించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా తూచా తప్పకుండా అమ లు చేయడం ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు కేటా యింపులు చేస్తూ ప్రజారంగ బడ్జెట్ గా ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అనవసర రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

# నాకేమైన జరిగితే సిద్దిపేట పోలీసులదే బాధ్యత



సిద్దిపేట ఏసిపిపై చర్యలు తీసుకోవాలి
కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ ఛైర్మెన్ చక్రధర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కేసు విషయమై సిద్దిపేట పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న 1000 మీటర్ల లోపు సీసీ కెమెరాల వీడియో ఫుటేజ్ కావాలని ఆర్ టి ఐ యాక్ట్ ద్వారా సిద్దిపేట ఏసీపీ కి దరఖాస్తు చేస్తే ఇవ్వడం అసాధ్యం అన్న సిద్దిపేట ఏసీపీ ని తొలగించాలని,అన్నారు ఆయన స్థానంలో డైనమిక్ ఏసీపీ కి పోస్టింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన ఒక కేసు విషయం లో సిద్దిపేట ఏసీపీ కార్యాలయం, సిద్దిపేట వన్ టౌన్, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ 1000 మీటర్ల పరిధిలోని వీడియో సీసీ ఫుటేజ్, అలాగే స్టేషన్ కార్యాలయ లో పటి వీడియో ఫుటేజ్ కావాలని ఆర్ టి ఐ యాక్ట్ ద్వారా అడిగితే. ఏసీపీ కార్యాలయంలో కెమెరాలు ఇంకా ఏర్పాటు కాలేదని, వన్ టౌన్ లో కెమెరా లో రికార్డు లు ఇవ్వడం అసాధ్యం అని, రూరల్ పోలీస్ స్టేషన్ లో కెమెరాలు లేవని సమాధానం ఇచ్చారని అన్నారు. తెలంగాణ పోలీసులు అసాధ్యం అన్న పదాన్ని వాడిన ఏసీపీకి ఉద్యోగం ఎందుకని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 1000మీటర్ల పరిధిలో ఏవైనా దారుణాలు జరిగితే ఎలాగని, ఆధారాలు ఎలా అని ప్రశ్నించారు. ఒక చిన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వని వారు ప్రతి విషయానికి 144 సెక్షన్ పెట్టె సిద్దిపేట లాంటి సమస్యత్మాక ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ ఎలా మెంటైన్ చేస్తారో సమాధానం చెప్పాలన్నారు.రిట్ పిటిషన్ వేస్తానని అక్కడే సీసీ ఫుటేజ్ ఎలా తెరో చూస్తానని అన్నారు. ఈ విషయమై సీఎం,డీజీపీ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సరైన సమాధానం ఇవ్వని ఏసీపీ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుంచి 8 మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే వారు తెలంగాణకు తెచ్చింది ఏమీ లేదన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల ప్రతి ఒక్కరి భాధ్యత



**జగదేవపూర్, జులై26(ప్రజాజ్యోతి):** సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా దౌలాపూర్ గ్రామ పంచాయతి పరిధి లో ప్రతి ఇంటి పరిసర ప్రదేశాలను కలియ తిరుగుతూ డ్రైడే పాటించాలని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై, దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించనైనది . దౌలాపూర్ ప్రాథమికోన్నత పాటశాలలో విద్యార్థులకు అవగహన కార్యక్రమంలో వారు మాట్లాడితూ మనము ప్రతి రోజు అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలనిమనం ఏ వస్తువును అయిన ముట్టుకొని వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటి ని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో. ఇంటి పరిసరాలను కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి గుంటలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని దోమల వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫైలేరియా మలేరియా అనేక రకమైన సీజనల్ వ్యాధులు ప్రాణహాని సంభవించునని తగిన జాగ్రత్తలు తీసుకొని దోమలను తరిమి కొట్టడానికి ఓడ మాస్ గుడ్ నైట్ దోమతెరలు వాడుకోవాలని ఇంటి సమీపంలో కొబ్బరిచిప్పలు, టైర్లు, ఎయిర్ కూలర్స్ లోని, నీళ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, జ్వరము దద్దుర్లు. వాంతులు. విరేచనాలు. డీ హైడ్రేషన్ కాళ్లు చేతులు లాగడం మగతగా చెమటలు పట్టడం లాంటివి వస్తే వెంటనే గుర్తించి డాక్టర్లను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పిహెచ్ సి హెల్త్ అసిస్టెం ట్ జితెందర్ రెడ్డి ,ఏ .ఎన్ .ఎం స్వప్న ,ఆశావర్కర్ పద్మావతి,పాటశాల ప్రదాన ఉపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రాయపోల్ మండల ఎంపీఓ శ్రీనివాస్
గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్

**రాయపోల్ జూలై 26 ప్రజా జ్యోతి** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతీ శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రై డే పాటించాలని రాయపోల్ మండల ఎంపీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు కాలనీలల్లో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి గ్రామంలోని డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గల్లీకి తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాస్ స్థానికులతో మాట్లాడుతూప్రతీఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని ఎంపీఓ శ్రీనివాస్ సూచించారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఆశ వర్కర్లు యాదమ్మ, రజిత ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో బిసిలకు అన్యాయమే



**జగదేవపూర్, జులై26(ప్రజాజ్యోతి):** రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని కులాలకు అనుకూలంగా లేదని, ఎస్సీ, బిసీలను మరిచిపోయారని బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దగ్గు సత్తయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని కులాలకు అనుకూలంగా లేదని ముఖ్యంగా ఎస్సి, బీసీలను విస్తరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గొల్ల కురుమలకు గొర్లను అందించడం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించిందని ఆవేద వ్యక్తం చేశారు. అలాగే మత్స్యకారులకు బడ్జెట్లో సరైన అవకాశం ఇవ్వలేదని వాపోయారు. అలాగే అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షలు అందిస్తామని ఎన్నికల ముందు చెప్పారని ప్రస్తుతం బడ్జెట్లో ఆ ఉసే లేదన్నారు. అన్ని వర్గాలను బడ్జెట్ అసంతృప్తికి గురిచేసిందని తెలిపారు. విద్య వ్యవస్థ కూడా మర్చిపోయిందని చెప్పారు. త్వరలోనే తిగుల్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు హనుమాద్రి ఈశ్వర్ పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

* మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్

**చేర్యాల:** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం 12వ వార్డులోని పలు కాలనీలల్లో మున్సిపల్ సిబ్బంది తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ స్థానికులతో మాట్లాడుతూ.. ప్రతీఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సతీష్ గౌడ్ సూచించారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చేర్యాలప్రజాజ్యోతి:** ఇటీవల నూతనంగా ఏర్పడిన చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తడక లింగమూర్తినీ నియమించడంతో చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం నాయకులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కా ర్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్, కోశాధికారి పిన్న సంతోష్,అదనపు కార్యదర్శి నోముల సంతోష్, ఉపాధ్యక్షులు గంప రమేష్ ,తేరాల సాయినాథ్ సహాయ కార్యదర్శులు జైన చందు,కందుకూరి, అభినవ్, తేరాల భద్రయ్య, కార్యవర్గ సభ్యులు పిన్న రంజిత్, అయిత రాము తదిరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి



**చిన్నకోడూర్,జులై 26 (ప్రజా జ్యోతి):** సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ఉండేందుకు నీటి నిలువలు లేకుండా చూడాలని ఏఎన్ఎం మంజుల సూచించారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులలో నిలిచిన నీటిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తయారుచేసిన ఆయిల్ బాల్స్ ను వేయించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ లక్ష్మి, గ్రామపంచాయతీ కారోబరి నారాయణ సింగ్, నరేష్ , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

**చేర్యాలప్రజా జ్యోతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగానికి 7.3% నిధులను కేటాయింపు సిగ్గుచేటు అని తెలియజేశారు.విద్యారంగానికి 30% నిధులు కేటాయిస్తే విద్యారంగం అభివృద్ధి అవుతుందని తెలియజేశారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్లు,ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాక విద్యార్థులు అనేకంగా ఇబ్బందులు పడుతున్నారని, ఏడు వేల కోట్లు రూపాయల పెండింగ్ బకాయిలు ఉండగా ఈ నిధులను ఏ విధంగా ఖర్చుపెడతారని గత బకాయిలకే ఈ నిధులు సరిపోతాయని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆలోచించుకొని విద్యా రంగానికి నిధులు పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తాడూరి భరత్ కుమార్, మైసంపల్లి రాహుల్, ప్రశాంత్, రంజిత్, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.




# సిద్దిపేట ట్రాఫిక్ నూతన సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. ప్రవీణ్ కుమార్




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. ప్రవీణ్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, మోటార్ సైకిల్ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించే విధంగా మోటివేట్ చేయాలని తెలిపారు. ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. కోమటి చెరువు, ఓల్డ్ బస్టాండ్, న్యూ బస్టాండ్ రంగనాయక సాగర్ ప్రాజెక్టు సిద్దిపేట పట్టణం చుట్టూ ఉన్న బైపాస్ రోడ్‌లో తదితర ప్రాంతాలలో బైక్ రేసింగ్ లపై నిఘా ఉంచాలన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. సాయంత్రం సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలని మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేకంగా ఉంచాలన్నారు మైనర్ డ్రైవింగ్ చేసే పిల్లలను పట్టుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ అయిన తర్వాత కేసులు నమోదు చేయాలని సూచించారు. బుల్లెట్ సైలెన్సర్ మార్చిన వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని తెలిపారు.

సిద్దిపేట పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల ను గుర్తించి వివిధ డిపార్ట్మెంట్ లతో కలసి ప్రమాదాల నివార ణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఫోన్-2ఎ ప్లస్ విడుదల చేయనున్న నథింగ్

హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) :

లండన్ కు చెందిన ప్రముఖ టెక్ బ్రాండ్ నథింగ్ వినూత్నమైన టెక్నాలజీ ద్వారా యూజర్ అనుభవాన్ని మెరుగు పరచడానికి




ఫోన్–2ఎ ప్లస్ విడుదల చేయనున్నట్లు నథింగ్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఫోన్ మీడియాటెక్ చిప్ సెట్ తో 7350 ప్రో 5జి ప్రాసెసర్ ద్వారా సూక్ష్మంగా సహ రూపకల్పన చేయబడిన ప్రపంచంలోనే మొదటి స్మార్ట్ ఫోన్ గా మారుతుందన్నారు.

## 'గ్రీన్' జింక్ ఇకోజెన్ విడుదల చేసిన హిందుస్థాన్ లిమిటెడ్

హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) :

దేశపు అతి పెద్ద, ప్రపంచంలో రెండవ అతి పెద్ద సమీకృత జింక్ ఉత్పత్తిదారు హిందుస్థాన్ జింక్ లిమిటెడ్(ఎన్ఎస్ఈ :




హిండ్ జింక్), ఇకోజెన్ తన తొలి తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ బ్రాండ్ ను విడుదల చేసినట్లు హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ సీఈఓ అరుణ్ మిశ్రా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్ అండ్ పి అంతర్జాతీయ సీఎస్ఏ ప్రకారం ప్రపంచంలోనే అత్యంత సుస్థిరమైన లోహాలు, మైనింగ్ కంపెనీగా గుర్తించ బడడిందన్నారు. హిందూస్థాన్ జింక్ ఛైర్ పర్సన్ ప్రియ అగర్వాల్ హెబ్బర్ మాట్లాడుతూ ఆసియాలో మొదటి తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ ఆఫరింగ్ ను తమ కస్టమర్స్ కు ప్రపంచ వ్యాప్తంగా అందిస్తోందన్నారు.

## 25 ఏళ్ల కార్గిల్ విజయ్ దివస్ సందర్బంగా భారీ ర్యాలీ

హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) :

కార్గిల్ యుద్ధం భారత దేశ చరిత్ర ఉన్నంతవరకు గుర్తుండిపోయే యుద్ధమని కస్తూర్బా గాంధీ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రాజేశ్వరి అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ



రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టీ బెటాలియన్ విద్యార్థినులతో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ మేజర్ డాక్టర్ డి.జయ సుధా మాట్లాడుతూ కార్గిల్ విజయ్, ఆర్మీ సుబేదార్ ఎంకె.సింగ్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ డిస్ట్రిక్ట్ ఛైర్ పర్సన్ లయన్ గోపిశెట్టి ప్రమోద్, కాలేజ్ ఛైర్మన్ నరోత్తం రెడ్డి, కార్యదర్శి ఫహిముద్దీన్, ఎన్సిసి బెటాలియన్ హల్దార్ జితేందర్ తివారి, కోకిల, అనుజ్ఞ, మహిమ పాల్గొని ప్రసంగించారు.

## ఫలహార బండి ఊరేగింపు లో పాల్గొన్న మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, జులై 26 (ప్రజా జ్యోతి) :
బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి దేవీ నగర్ లో శివాజీ యూత్ అసోసియేషన్, అభిలాష్ గౌడ్ మిత్రమండలి ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలోని ఫలహారం బండి



ఊరేగింపు కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, అక్షయ్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా రామచందర్ రాథోడ్

- వైస్ ఛైర్మన్ అశోక్ రెడ్డి తో పాటు డైరెక్టర్ల ప్రమాణస్వీకారం
- మాట తప్పని మడిమతిప్పని ప్రభుత్వం కాంగ్రెస్
- మాట ఇచ్చిన ప్రకారం 6 గ్యారెంటీ లు అమలు
- రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్

సంగారెడ్డి జూలై 26 ప్రజాజ్యోతి పతినిది:–

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 నెలల్లోనే 6 గ్యారంటీల అమలుకు ముందుకెళ్తున్నామని టీజీఐసీ ఛైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో శుక్రవారం సంగారెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్కెట్ కమిటీ కార్యదర్శి ముందుగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ అయిన రామచంద్ర రాథోడ్ తో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వైస్ ఛైర్మన్ అశోక్ రెడ్డి తో పాటు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, తెలంగాణ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయన్నారు . గత ప్రభుత్వం ప్రజలను విస్మరించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. మార్కెట్ కమిటీకి ప్రతి ఒక్క రైతు వస్తారని, రైతులకు అండగా ఉండి వారి బాగోగులను చూడాల్సిన అవసరం మార్కెట్ కమిటీపై ఉంటుందన్నారు. రైతు రుణమాఫీతో రైతులందరూ చాలా ఆనందంగా ఉన్నారన్నారు. అణగారిన ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుంది అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుచ్చి రాములు , బక్క బలరాం, ప్రవీణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, రఘు, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, కొట్లాపూర్ మాజీ సర్పంచ్ సందీప్ రెడ్డి, కొండాపూర్ , కంది, కొండాపూర్, సంగారెడ్డి మండలాల కాంగ్రెస్ నాయకులు అలాగే సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గౌరవ వేతనాలు బకాయి నిధులు విడుదల చేయాలి

- పంచాయతీ రాజ్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్య నారాయణ రెడ్డి
- గౌరవ వేతనాలు బకాయి నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్క కు వినతిపత్రం

చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు రావాల్సిన గౌరవ వేతనాలను మరియు బకాయి నిధులు



విడుదల చేయాలని పంచాయతీరాజ్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు పంచాయతీరాజ్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు సీతక్కని మర్యాద పూర్వకంగా కలిసి గౌరవ వేతనాలు గ్రామాలలో బకాయి నిధులు విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ప్రభుత్వాలుగా ఉన్న స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్లకు పదవి కాలం ఫిబ్రవరి జూలై నెలలో పూర్తి అయ్యింది అని అన్నారు. కానీ ప్రజాప్రతినిధులుగా పనిచేసిన సర్పంచ్లు ఎంపీటీసీలు తమతమ పంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారని వాటి తాలూకా చెల్లింపు జరగలేదని గ్రామాలలలో ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే బకాయి నిధులు చెల్లింపు లకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా మంత్రిని కోరమని తెలిపారు. అలాగే ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాలు ఇవ్వాలని కోరారు. అందుకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి ఇంకో వారం రోజులలో నిధులు గౌరవ వేతనాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ సలహాదారులు పూసుకురు అశోక్ రావు, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి పండిపల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి మీద సకల జీవరాశులకు ప్రధానం నీరే

### గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సమన్వయకర్త జెల్లా సతీష్

హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) :
సకల జీవరాశులకు ప్రధానం నీరే అని, వర్షపు నీటిని ఒడిసి పట్టి కాపాడుకోవాలని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సమన్వయకర్త జెల్లా సతీష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సతీష్ సారథ్యంలో ఇంటింటి ఇంకుడు గుంతలు సర్వే నిర్వహించారు. ఇంకుడు గుంతలు ఉన్న యాజమనులకు పునరుద్ధరణ పద్ధతులు వివరిస్తూ, జియో టెక్స్టైల్స్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, ఇంకుడు గుంతలు లేని యాజమానులకు క్రొత్తగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. నీటి ట్యాంకర్లపై ఆధారపడటం తగ్గించు కోవాలన్నారు. ఇంటిలో పడ్డ వాన నీటి బిందువును బిగిసిపట్టి నీటి సంపులు ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసుకోవాలన్నారు. ఈ నీరుమొక్కలకు, వాహనాలు శుభ్రము చేయుటకు, ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాటానికి ఎంతోగానో ఉపయోగ పడుతుందన్నారు. సమన్వయకర్తల ఇంచార్జి వై.చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన శైలిలో మార్పు రావాలన్నారు. నీటి అవశ్యకత పొదుపు, నీటివృధాను అరికట్టినప్పుడు సకల జీవులు స్వేచ్ఛగా జీవిస్తాయని పలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేశ్, రఘు రామ్, పవన్, పి.మనోజ్, రిత్విక్ పాల్గొన్నారు.




## జల నిధిని పెంచాలంటే ప్రజల జీవన శైలిలో మార్పురావాలి

### గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి



హైదరాబాద్, జూలై 26 (ప్రజా జ్యోతి) :
వర్షకాలంలో ప్రతి పౌరుడు వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మమత ఎడ్యుకేషనల్ సొసైటి, జల మండలి సమన్వయకర్త అధ్వర్యంలో ఎల్బీ నగర్ డివిజన్ మారుతి నగర్ లో ఇంటింటి సర్వేల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి ఇంకుడు గుంతల బ్రోచర్ ను ఇస్తూ వర్షపు నీటిని నిర్మాణం, వినియోగించే విధానం, పునరుద్ధరణ పద్ధతులు వర్షపు నీటిని ఒడిసి పట్టి ఇంకుడు గుంతలలోనికి వెళ్లేటట్లు అవగాహన కల్పించారు. ప్రజలు వీటిని ఉపయోగించి, వినియోగంచే నిర్వహించే విధానాన్ని మార్చడానికి వారి వ్యక్తిగత జీవితం నుండే మార్పు రావాలని కోరారు. ఇంకుడు గుంతలు నిర్మించుకొని, ప్రతి వర్షపు నీటి బిందువు రోడ్డుపై పారకుండా ఇంకుడు గుంతలలోనికి పోయేటట్లు చూడాలన్నారు. ఇంతటి విలువైన నీటిని కాంపాడుకోవల్సిన బాధ్యలన ప్రతి వ్యక్తిపై ఉందన్నారు. నీరు లెకుండా, భూమిపై జీవించడం అసాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు కె.సుభాష్ చంద్ర, శ్రీకాంత్, గణేష్, పవన్ పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఎమ్మెల్యే కార్యాలయంలో 96 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చేవెళ్ల జూలై 26(ప్రజా జ్యోతి):
పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే కార్యాలయంలో



నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుంది అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 96 మంది లబ్ధిదారులకు 37 లక్షల 64 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశానన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం కోసం సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు భరోసా కల్పిస్తుంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిఎసిఎస్ ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పామేన మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, పెంటయ్య గౌడ్, తోట చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జ్ మాణిక్యం, శేఖర్ రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, నరేందర్, వివిధ గ్రామాల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...

బాలానగర్, జులై 26 (ప్రజా జ్యోతి) :


ప్రజలకు అందుబాటులోకి సరికొత్త పద్ధతిలో పోస్ట్ ఆఫీస్ సేవలను పోస్ట్ ఆఫీస్ వారు అందిస్తున్నారని ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఫతేనగర్




డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ పార్క్ కమ్యూనిటీ హాల్ లో సనత్ నగర్ పోస్ట్ ఆఫీస్ సూపరిండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో డిసిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రజల ఇంటి వద్దకే పోస్ట్ ఆఫీసు సేవలు అనగా పోస్ట్ ఆఫీస్ ఖాతాలు, పోస్టల్ బ్యాంకింగ్ సేవలు, ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్, ఆధార్ సేవలు, పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ సేవలు, గంగా జల్ లాంటి తదితర సేవలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోస్ట్ ఆఫీసు సేవలు తన కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. భవిష్యత్తులో పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రజలకి చెరదీయడం లో తన వంతు కృషి చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమం భగత్ సింగ్ నగర్ పార్కులో రెండు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సీనియర్ సూపరిండెంట్ రామ కృష్ణ, అసిస్టెంట్ సూపెరెండెంట్ శ్రీనివాస్ నాయక్, ఎస్ పి ఎం గోవిందా రావు, వీరితో పాటుగా ఫతేనగర్ డివిజనల్ మహిళా ప్రెసిడెంట్ శిల్ప, బిఆర్ఎస్ డివిజన్ సెక్రటరీ భిక్షపతి పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధికి పాటుపడతాం

యాచారం, జులై 26 (ప్రజాజ్యోతి): క్రైస్తవుల సంక్షేమానికి నిరంతరం అండగా ఉంటూ వారి అభివృద్ధికి పాటుపడతామని తెలంగాణ మైనార్టీ ఛైర్మన్ దీపక్ జాన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల గోశాల రోడ్ లో క్రైస్తవుల గ్రేవీ యార్డ్ స్థలము 5 ఎకరాల కేటాయించింది. గ్రేవీ యార్డ్ లో వసతుల కల్పనతో



పాటు అభివృద్ధి నిమిత్తం దీపక్ జాన్ శుక్రవారం గ్రేవ్ యార్డును క్రైస్తవ సోదరులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభివృద్ధికి బడ్జెట్ కేటాయించి త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోడిస్టిక్ మైనార్టీ ఎండి, పి సబిత మైనార్టీ వెల్ఫేర్ మైనార్టీ నవీన్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ రెవరెండ్ సత్యం, పాస్టర్ విక్టర్ సన్నుతు, చెరుకూరి రాజు,కృష్ణ పాల్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి డ్రగ్స్ పై ఉక్కుపాదం



రైల్వే స్టేషన్ బస్టాండ్ లలో తనిఖీలు

వాడిన సరఫరా చేసిన కఠిన చర్యలు

పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ

**పెద్దపల్లి ప్రతినిధి, జులై 26 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసిన వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు.శుక్రవారం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో లో పెద్దపల్లి సిఐ కృష్ణ ఎస్సై లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది బస్టాండ్, రైల్వేస్టేషన్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో స్థానిక బస్టాండ్ లో యువత, ప్రజల ఆరోగ్యం ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల వంటి వాటిని అరికట్టడం, రవాణా, నియంత్రణ లో భాగంగా నార్కోటిక్ ట్రయినింగ్ స్నిఫర్ డాగ్ , స్పెషల్ పార్టీ సిబ్బంది తో ముమ్మరంగా జిల్లా కేంద్రంలో , పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులను, ప్రయాణికుల బ్యాగ్ లను తనిఖీ చేయడం జరిగింది అన్నారు. గంజాయి, డ్రగ్స్, ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తుల రవాణా, నియంత్రణ లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. మాధకద్రవ్యాలు రవాణా, విక్రయాలు, గంజాయి పంటలు సాగు చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ట్రినిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వాడడం వల్ల ఎంతోమంది విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యాయని డ్రగ్స్ వద్దు ప్రాణం వద్దు అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఏసిపి విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలల చుట్టుప్రక్కల ఎవరైనా నిషేదిత డ్రగ్స్ గంజాయి లాంటివి వాడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఏ సి పి కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో స్ఫూర్తిదాయకంగా కార్గిల్ విజయదివాస్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** మన దేశం సైనికులచే అన్ని దిక్కులలో,రంగాలలో రక్షింపబడుతున్నాయని, దేశ అభివృద్ధికి వారు పునాదులని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో దేశభక్తి నింపే విధంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహింపబడినటువంటి కార్గిల్ విజయ్ దివాస్ ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమరవీరుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగలను, సేవలను స్మరించుకున్నారు.కార్గిల్లో సైనికులు పోరాడిన విధానం మన దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని చెప్పారు. యుద్ధంలో పాల్గొన్న ప్రతి సైనికుడు అతి తక్కువ వయస్సు కలవారని జీవితాన్ని పరిపూర్ణంగా అనుభవించకుండా దేశం కోసం త్యాగం చేసి మన అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని మన అందరి హృదయాల్లో చోటు సంపాదించుకున్నారని చెప్పారు. కార్గిల్ వీర సైనికులచే మనమందరం రక్షింపబడ్డామని లేకపోతే పరిస్థితి ఊహించని విదంగా ఉండేదని చెప్పారు. భారత పౌరునిగా ప్రతి ఒక్కరు కార్గిల్ అమరవీరులకు పుష్పాంజలి ఘటించి దేశ భక్తి చాటాలని సలహ ఇచ్చారు. కార్గిల్ విజయదివాస్ భారతదేశానికి ఒక గొప్ప రోజని మరియు సైన్యానికి వారు చేసిన త్యాగాలను వర్ణించే రోజు అని చెప్పారు. ప్రపంచంలో మరే యుద్ధం జరగని తీరు కార్గిల్ యుద్ధంలో జరిగినదని ఎంతో మంది సైనికులు దేశ రక్షణకై ప్రాణాలను అర్పించారని తెలుపుతూ వారు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. కార్గిల్లో వీర మరణం పొందిన సైనికులకు మనమైన పుష్పాంజలిని,వారి కుటుంబ సభ్యులకు దేశం ఎల్లప్పుడు బాసటగా ఉంటుందని చెప్పారు. జై భారత్ జై జవాన్, దేశానికి రక్షకుడు సైనికుడు, కార్గిల్ అమరవీరులకు జోహార్లు, జోహార్లు అనే వినాదాలతో ప్రాంగాణాన్ని అలోచింపచేసే విధంగా చాలా చక్కగా అలంరించారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు అమరుల త్యాగాలను స్మరిస్తూ దేశభక్తిని, నృత్యాలతో, దేశభక్తి గేయాలతో,నాటికలతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- ఎస్సీ ఎస్ డి ఎఫ్ బడ్జెట్ 3500 కోట్లు కొత
- దళిత ద్రోహి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్



**జమ్మికుంట,జూలై 26( ప్రజా జ్యోతి):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో గురువారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో దళితులకు అన్యాయం జరిగిందని జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశామన్నారు.అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ 2024-25 లో ఎస్సీ ఎస్ డి ఎఫ్ బడ్జెట్ ను 36,750 కోట్ల నుండి 33,150 కోట్లకు తగ్గించి ప్రవేశ పెట్టి 3500 కోట్లను తగ్గించి దళితులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో దళితులకు అంబేద్కర్ అభయాసం ద్వారా ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇస్తానని మాట ఇచ్చి నేడు దళితులని మోసం చేసారని భవిష్యత్ లో దళితుల ఆగ్రహానికి లోను కాక తప్పదని హెచ్చరించారు... రానున్న కాలంలో కచ్చితంగా దళితులు కాంగ్రెస్ పార్టీని బొంద పెడతరని వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని ఎస్సీ మోర్చ పక్షాన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాకేష్ ఠాగూర్, అమృతలక్ష్మి, అనిత, సుశీల, తూడి రవిచంద్ర రెడ్డి, యనమనగండ్ల రామస్వామి, ఊడుగుల మహేందర్,తాళ్లపల్లి తిరుపతి, గండికోట సమ్మన్న, నాగపురి విజయ్, ఇల్లందుల శ్రీనివాస్, పసునూటి రమేష్, కుమార్ ,గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,జులై 26 ( ప్రజా జ్యోతి ):** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక స్వప్న కాలనీలో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనికులకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ పాకిస్తాన్ మధ్య 1998 లో కుదిరిన కాశ్మీర్ శాంతి ఒప్పందం (లాహోర్ డిక్లరేషన్)ను ఉల్లంఘించి కాశ్మీర్ ను ఆక్రమించుకోవడానికి దొడ్డి దారిన భారత భూభాగంలోని కార్గిల్ సెక్టర్ లో ద్రాస్, బటాలిక్, టైగర్ హిల్స్ వంటి ప్రాంతాలలో పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదులు చొరబడగా తప్పనిసరి పరిస్థితులలో మన భారత దేశం "ఆపరేషన్ విజయ్" పేరుతో దాదాపు రెండు లక్షల మంది సైనికులతో మూడు నెలల పాటు అత్యంత ప్రతికూల పరిస్థితులలో వీరోచితంగా పోరాడి 1999, జులై 26న తిరిగి మన స్థావరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ యుద్ధంలో 527 మంది సైనికులు అమరులైనారు. దేశం కోసం తమ ప్రాణాలకు తెగించి యుద్ధం చేసిన భారత సైనికుల ధైర్య సాహసాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సైనికులు తమను సత్కరించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి,రాయల్ల నవీన్, తమ్మన వేణి సతీష్,మాజీ సైనికులు నారాయణ, వెంకటస్వామి, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఓడబ్ల్యు మహాసభలను జయప్రదం చేయాలి

– పీఓబ్ల్యూ పెద్దపల్లి జిల్లా నాయకురాలు మంగ




**గోదావరిఖని , జులై 26(ప్రజాజ్యోతి)** గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఈనెల 28న జరగనున్న పి ఓ డబ్లూ పెద్దపెల్లి జిల్లా 7వ మహాసభనలను జయప్రదం చేయాలని పి ఓ డ బ్లూ పెద్దపల్లి జిల్లా నాయకురాలు మంగ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోదావరిఖని ఇఫ్టు కార్యాలయంలో పి ఓ డబ్ల్యూ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంగ మాట్లాడుతూ మహిళల పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో మహిళల పట్ల రోజురోజుకు అత్యాచారాలు ,హత్యలు,దాడులు పెరిగిపోతు న్నాయని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కఠిన చట్టాలు అమలు చేయలేదని ,ఈ ప్రభుత్వంలో నైనా కఠినంగా వ్యవహరించి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల వివక్షత కొనసాగుతుందని, పనిచేసే చోట లైంగిక వేధింపులు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా మద్యం, గంజాయి ,డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు.షీ టీం, సఖి,నిర్భయ, అభయ, సమత తదితర చట్టాలు ఎన్ని చట్టాలు వచ్చినప్పటికి మహిళల పై అగయిత్యాలు ఆగటం లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షిస్తేనే అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వుంటాయన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలను కేవలం ఎన్నికల్లో ఓటర్లుగా వాడుకుంటూ వదిలేస్తున్నారన్నారు.మహిళలకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అత్యాచారాలపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ,ఇతర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొంది ంచనున్నట్లు చెప్పారు.ఈ మహాసభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాయకురాళ్లు రాధమ్మ, ఎం.సరోజన, మాలతి, లీల,శారద, వనజ, లక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల
## యెల్లారెడ్డిపేటలో వనమహొత్సవం



**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జూలై 26** ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలనీ, పండ్లు, కాయల చెట్లు నాటడం ద్వారా అనేక జీవరాశులు బతుకుతాయనీ, పర్యావరణం పరిరక్షించబడుతుందనీ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్ గారు అన్నారు. తేదీ 26-07-2024 రోజున యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్ సందర్శించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పిల్లలందరు సామాన్య, పేద కుటుంబాలకు చెందిన వారనీ వారికి చక్కని విలువలతో కూడిన విద్య అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనీ అన్నారు.ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు.కళాశాలలో వనమహొత్సవం నిర్వహించారు. డి.ఐ.ఇ.ఒ మొక్కలు నాటారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణం పరిరక్షించుకుంటేనే మానవ మనుగడ కొనసాగుతుందనీ లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఐదుకు తగ్గకుండా మొక్కలు నాటాల న్నారు. తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చింతల మోహన్, ఇంచార్జి క్యాతం సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్. గీత, కొడిముంజ సాగర్, అగోలం గౌతమి, చిలుక ప్రవళిక బోధనేతర సిబ్బంది విమల్ కుమార్,ఎం.డి తాజోద్దీన్, కె.దేవేందర్ మరియు లక్ష్మీ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దండి, గోదావరినది పరివాహక ప్రాంతాల పరిశీలన

– జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – కలెక్టర్ బి సత్య ప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి : జూలై 26( ప్రజాజ్యోతి ):** గత వారం రోజులుగా కూరుస్తున్న వర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ వారు మరో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని ప్రకటించినందున ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయీ కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. చెరువుల వద్ద మరియు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడద అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి

– విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై ఆరా

– జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





**జగిత్యాల ప్రతినిధి : జూలై 26 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో అమ్మ ఆదర్శ వర్క్ పై పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తనిఖీ చేశారు.విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని అన్నారు. అనంతరం పిల్లలతో అకాడమిక్ ఇయర్ సిలబస్ గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు రాయడం చదవడం గణితం ఇంగ్లీష్ , హిందీ,.సిలబస్ పై, ప్రత్యేకత తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భగా 6,7,8,9, 10,తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , విద్యార్థులకు ఇంగ్లీషులోనే బోధించాలని గణితం, సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలని ఆదేశించారు. ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. శుభ్రమైన తాగునీరు కూడా అందించాలని తెలిపారు.పాటశాల ఆవరణలోని , పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాల, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించారు.అనంతరం రివ్యూ మీటింగ్ నిర్వహించి హెచ్ఎం ,ఎం ఈ ఓ , డిఇఓ, తో ప్రతి టీచర్ల బోధనపై తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించాలని, అలాగే ఎంఈఓ డిఈఓ, కూడా ప్రతి పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ , సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**జగిత్యాల ప్రతినిధి : జూలై 26 ( ప్రజాజ్యోతి ) :** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ 3వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, అలాగే ఖాలి స్థలాల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ అధికారులకు రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, శానిటేషన్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు

– సైద్ధాంతికంగా,.రాజకీయ అవగాహన పెంచుకొని కమ్యూనిస్టు శ్రేణులు ముందుకు సాగాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి




**కరీంనగర్ జిల్లా జూలై 26( ప్రజాజ్యోతి ):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని గ్రామ శాఖ కార్యదర్శిల, జిల్లా కౌన్సిల్ సభ్యులకు రెండు రోజుల పాటు గణేష్ నగర్ బైపాస్ రోడ్డులో గల ఎల్ఐసి ఏజెంట్ల సంఘం భవన్ లో జరిగిన రాజకీయ శిక్షణ తరగతులు నేటితో ముగిశాయని, శిక్షణ తరగతుకు హాజరైన నాయకులు,కార్యకర్తలు సైద్ధాంతికంగా,రాజకీయంగా అవగాహన పెంపొందించుకొని ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు.రెండవ రోజున శిక్షణా శిబిరం లో మతం,మతోన్మాదం, ప్రమాదంలో భారత రాజ్యాంగం అనే అంశంపై ఉమామహేశ్వర్ బోధించారని, పార్టీ కార్యక్రమం అనే అంశాన్ని సింగు నర్సింహ రావు బోధించారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐ సిద్దిపేట రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల జిల్లా కార్యదర్శులు మంద పవన్, గుంటి వేణు,తాండ్ర సదానందం, వెన్న సురేష్ లతో పాటు ఐదు జిల్లాల కార్యవర్గ సభ్యులు,కౌన్సిల్ సభ్యులు,శాఖ కార్యదర్శులు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం, జులై 26, ప్రజాజ్యోతి : ప్రతీఏటా కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని బూదిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలో శుక్రవారం మహాంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్బంగా జరిగిన అమ్మవారి రథోత్సవంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన



ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాబీర్ పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు గౌనె సురేష్, పాలనాటి ప్రశాంత్ తడితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి..

### పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

పాల్వంచ, జులై 26, ప్రజాజ్యోతి : పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సందర్శించారు. ముందుగా టిఎస్ఎస్పి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు





చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మావోయిస్టుల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తిలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులు...

సత్తుపల్లి జులై26 ప్రజా జ్యోతి ఆర్ సి . మండల పరిధిలోని గంగారం లో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యాక్సెంచర్ అమెరికన్ బహుళ జాతి వృత్తిపరమైన సేవల సంస్థ చెన్నై వాళ్ల చే ఆఫ్ లైన్ డ్రైవ్ శుక్రవారం నిర్వహించారు. ఈ డ్రైవ్ కు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచీల విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలు ప్రీ ప్లేస్మెంట్ టాక్, టెక్నికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్, కోడింగ్ స్కిల్స్ ఎవల్యూషన్, టెక్నికల్ హెచ్ ఆర్ లు వన్ టు వన్ ఇంటర్వ్యూలు నిర్వహించినారు. ఈ ఇంటర్వ్యూలకు మొత్తం 42 మంది విద్యార్థులు హాజరయ్యారు. తుది జాబితాకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇంటిలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్(సి ఎస్ ఎం) పులగం. లక్ష్మీ ప్రసన్న, రెండవ వ్యక్తిగా కిష్టం.మానస అర్హత సాధించారు. వీరికి వార్షిక వేతనం 4.6 లక్షలు ఇవ్వటం జరుగుతుందని, విద్యార్థులు వెంటనే మెడికల్ స్క్రీనింగ్ పూర్తిచేయటం, మరియు బీటెక్ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవ్వటం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతిభావంతులకు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు సంస్థలు వడిసి పట్టుకునేందుకు ఇలాంటి డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నారని,యువతకు ముందు ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు వీటిని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త హెట్రో ఫార్మాసిటీ కంపెనీ అధినేత రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తిగా కళాశాల చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి అన్విథ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి యన్ వి కృష్ణా రెడ్డి విద్యార్థులను అభినందించారు.





# ఆపద శాఖకు సమస్యల కష్టాలు

**అగ్నిమాపక కేంద్రం... బురద మయం**
**కార్యాలయానికి సొంత భవనం కరువు**
**రేకుల షెడ్డులో ఫైర్ స్టేషన్ నిర్వహణ**
**బిక్కుబిక్కుమంటు సిబ్బంది సేవలు**
**హామీలకే పరిమితమవుతున్న పక్కా భవన నిర్మాణం**
**పాలకులు మారిన పట్టించుకోని వైనం**

మణుగూరు టౌన్, జులై 25, ప్రజాజ్యోతి : ఎటువంటి విపత్తు ఎదురైనా ముందు గుర్తొచ్చేది అగ్నిమాపక శాఖ సిబ్బందే. ఎక్కడ, ఎటువంటి




ఘటన జరిగినా 'మేమున్నామంటూ' ముందుకొచ్చి ప్రాణ, ఆస్తినష్టాలను కాపాడటంలో ముందుండేది వాళ్లే. అంతటి ప్రాధాన్యత ఉన్న వారు సమస్యల నడుమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దశాబ్దాల నాటి శిథిల రేకుల షెడ్డు లో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అగ్నిమాపక కేంద్రానికి శాశ్విత భవన నిర్మాణం కోసం పాలకులు ప్రతి పాదనలు చేసినా నేటికీ మోక్షం కలగలేదు. ఆపద శాఖకు కష్టాలు తప్పడం లేదు. దీంతో ఆపదలో అగ్నిని చల్లారిసి ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడే అగ్ని మాపక శాఖకు మణుగూరు మండల కేంద్రంలో బురద కష్టాలు ఎదురవుతున్నాయి.

ఆపద శాఖకు సమస్యల కష్టాలు వెంటాడుతున్నాయి. దీంతో ఆపద వచ్చిందంటే. ప్రమాదం జరిగినప్పుడు ఆదుకునే పరిస్థితి లేకుండా పోతోంది. మండల కేంద్రమైన మణుగూరు పట్టణంలోని శ్రీశ్రీ నగర్ లో 2008 లో నాటి బూర్గంపాడు నేటి పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అగ్నిమాపక కేంద్రం ప్రారంభమైంది. నాటి నుండి నేటి వరకు ఫైర్



స్టేషన్ కు సరైన భవనాలు లేక దాతల సహకారంతో అందించిన రేకుల షెడ్డులోనే శకటాన్ని నిలిపి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేక ఇబ్బందుల గురవుతున్నారు. చాలా ఏళ్ల నాటి ఫైర్ స్టేషన్ కు సరైన భవనాలు లేక రేకుల షెడ్లతోనే కాలం వెల్లదీస్తున్నారు. దీనికి తోడు వర్షాకాలం కావడంతో ఫైర్ స్టేషన్ ఆవరణ మొత్తం మోకాలి లోతు నీళ్లతో దర్శనమిస్తుంది. రోడ్లన్నీ బురదమయం కావడంతో ఫైర్ వాహనం ఒక్క అడుగు కూడా ముందుకు కదలని పరిస్థితి నెలకొంది.

**తప్పని వెతలు...**

అగ్నిమాపక కేంద్రం సమస్యల నడుమ సతమతమవుతోంది. ఫైరింజనకు నీరు లేకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోంది. అగ్నిమాపక కేంద్రంలో ఏళ్ల తరబడిగా నెలకొన్న సమస్యలు పరిష్కారం కావడం లేదు. సమస్యలతో అగ్నిమాపక కేంద్రం కొట్టుమిట్టాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యారు. అగ్నిమాపక కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు పక్కాభవనము మంజూరు చేయలేదు. అలాగే ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి ఫైరింజన కు నీటి వసతి కూడా కల్పించలేదు. ఫైరింజనకు నీరు నింపాలంటే సిబ్బంది స్థానిక సింగరేణి, చెరువులు, కుంటలు, ప్రైవేటు, రైతు బోర్లను ఆశ్రయి స్తున్నారు. ఏళ్ల తరబడిగా ఫైరింజనకు నీటి వసతి లేక అగ్నిమాపక సిబ్బంది పడుతున్న కష్టాలు వర్ణణాతీతంగా మారాయి. ఫైరింజనకు నీళ్ల నింపేందుకు సిబ్బందికి ఇబ్బందులు తప్పడంలేదు. కాగా పక్కా భవనానికి నోచుకోని అగ్నిమాపక కేంద్రం లేక ఇరుకైన గదిలోనే సిబ్బం ది ఉండాల్సి వస్తోంది.

**సమస్యలు ఇలా... మంటలు ఆరేదెలా..?**

ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే.. అక్కడికి అత్యంత వేగంగా చేరుకొని, సహాయక చర్యలు చేపట్టగలిగితేనే ప్రమాద తీవ్రత, నష్టాన్ని తగ్గించవచ్చు. అదే ఘటనా స్థలానికి చేరుకోవడంలోనే ఆలస్యమైతే ప్రమాద తీవ్రత మరింత పెరిగి నష్టమూ అధికమవుతుంది. అగ్నిమాపక కేంద్రానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం, ఒకెత్తయితే విద్యుత్, కేబుల్ తీగలు, కారణంగా వాహనం రాకపోకలకు ఆలస్యం అవుతోందని, తీవ్ర ఇబ్బందిగా ఉందని సిబ్బంది పేర్కొంటున్నారు. పారిశ్రామిక కేంద్రంగా ఉన్న మణుగూరు ఏరియాలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సత్వరమే వెళ్లడం చాలా ముఖ్యమని, లేకుంటే నష్టం పెరుగుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో ఏదైనా ప్రమాదం జరిగి... ఫోన్ చేస్తే... సిబ్బంది గంట కొట్టుకుంటూ వచ్చే వరకు పుణ్యకాలం కాస్తా పూర్తవుతుంది. అగ్నికి ఆస్తి ఆహుతి అవుతోంది. బాధితులకు బూడిదే మిగులుతోంది. ఏళ్లుగా ఇదే పరిస్థితి. పారిశ్రామికంగా కీలకమైన ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని, సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమైన సిబ్బందికి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**పాలకులు మారిన పట్టించుకోని వైనం..**

ఫైర్ స్టేషన్కు పట్టణంలో అనుకూలమైన స్థలంతో పాటు, శాశ్విత భవనం కోసం నిధులు మంజూరు చేయాలని అటు ఫైర్ అధికారులు, ఇటు ప్రజలు ఏళ్ల తరబడి కోరుతున్నా నాయకులు ఇస్తున్న హామీలు ఉత్తవిగా మిగిలాయి. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న అగ్నిమాపక భవనానికి మాత్రం మోక్షం లభించడం లేదు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని అగ్ని మాపక కేంద్రానికి పక్కా భవనం మంజూరు చేయడంతో సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాలికల పూర్తి చదువు -దేశ భవితకు వెలుగు

బోనకల్, జూలై 26, ప్రజా జ్యోతి: ఎఫర్ట్ సంస్థ బాలికల యొక్క చదువు ఆవశ్యకత గురించి నిర్వహిస్తున్న పూరి పడాయి దేశ్ కి బలాయి అనే క్యాంపెయిన్ లో భాగంగాబోనకల్ గ్రామం లోనీ హై స్కూల్ నందు యుక్త వయస్సు బాలబాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ మాట్లాడుతూ బాలికల యొక్క పూర్తి చదువు అనగా మాధ్యమిక మరియు ఉన్నత విద్యను ఎటువంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసినప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వల్ల ఒక మంచి కుటుంబాన్ని నిర్వహించగలుగుతారని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలకు విద్య ద్వారా మాత్రమే తమ భవిష్యత్తు గురించి నిర్ణయించుకునే శక్తి వస్తుందని, తమ కాళ్లపై తాము నిలబడే విధంగా అవగాహన కలుగుతుందని అన్నారు. విద్య ద్వారా వారు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా మరియు శారీరకంగా జరిగే అవరోధాలను తట్టుకోగలరని లేనట్లయితే బాల్య వివాహాలకు, లైంగిక పరమైన వేధింపులకు గురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు రాణి, అరుణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలికల యొక్క పూర్తి విద్య గురించి పూరి పడాయి దేశ్ కి బలాయి అనే క్యాంపెయిన్ ను ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు శారీరక



మరియు మానసిక అభివృద్ధికి ఉపయోగపడే జీవన నైపుణ్యాలను నేర్పించారు.

## సాగర్ జలాలు మూడు నుండి రెండవ జోన్ మార్పు బడ్జెట్లో పెద్దపీట

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాలాభిషేకం

ఎర్రుపాలెం, జూలై 26, ప్రజాజ్యోతి : నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవ జోన్ లో ఎర్రుపాలెం మండలం, మధిర మండలంలో కొన్ని గ్రామాలు ఉన్నాయి, సాగర్ టెయిల్ ఎండ్ కావడంతో వానాకాలం సీజన్లోనూ సాగునీరు అందడం లేదు.

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి ఆయకట్టును రెండో జోన్లోకి తీసుకువచ్చాలా ప్రతిపాదన సిద్ధం చేశారు. ఈ మేరకు డ్యామ్ కాల్వల నిర్మాణానికి బడ్జెట్లో 500 కోట్లును అంచనా వ్యయంగా పొందుపరిచారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నరు. మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు తదితర నాయకులు పాల్గొన్నారు.



## లక్షల నిధులు ఇచ్చినా నిర్లక్ష్యం వీడిని వార్డెన్లు.

### నాసిరకం ఆహారంతో పిల్లలు ఆకలి కేకలు.. ముస్లిం మైనారిటీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన డాక్టర్ మట్టా...

సత్తుపల్లి జులై26 ప్రజా జ్యోతి. ఆర్ సి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలకు లక్షలు వెచ్చించి ముస్లిం మైనారిటీ పిల్లలు సుఖంగా, సంతోషంగా చదువుకోవాలనే ఉద్దేశంతో పట్టణం లో పోస్ట్ ఆఫీస్ రోడ్డు లో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో గుర్తింపు లేని విధంగా పప్పు ఉండటం, నాసిరకం పప్పు వాడటం, రసం ఘోరంగా ఉండటం, పనికిరాని అరటిపండ్లను ఉంచటం, నాణ్యతలేని సరుకులు





వంటివి చూసిన మట్టా కు కలచివేసింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి లక్షల లక్షలు నిధులు ఇచ్చినా వార్డెన్లు స్వార్థం తోటి పిల్లలకు సరైన ఆహారం అందించటం లేదని స్వార్థం పూర్తిగా వీడి పిల్లల కోసం పని చేయాలన్నారు. జీతాలు తీసుకుంటూ పిల్లలకు సరైన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం హాజరు పట్టికను తనిఖీ చేసినారు, పిల్లలకు ఎలాంటి ఆహారం పెడుతున్నారు, ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని ఆరా తీశారు. వసతి గృహంపై పూర్తిగా ఎంక్వయిరీ చేసిన నివేదిక పై అధికారులకు పంపిస్తాను, ఇలాంటి వార్డులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫుడ్ కాంట్రాక్టర్ పర్ఫెక్ట్ గా పని చేయాలని చిన్నారులకు అందుబాటులో ఉండాలి అని వసతిగృహాలకు చెడు పేరు తెస్తే సహించేది లేదని మండి పడ్డారు. అనంతరం ప్రిన్సిపల్ తో కూర్చొని జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాష, తోట సుజలారాణి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పసుపులేటి సమ్మయ్య వర్ధంతి సందర్భంగా శాంతి నిలయంలో అన్నదానం

బోనకల్, జూలై 26, ప్రజా జ్యోతి: మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణానికి చెందిన అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ ఆఫీసర్ అమరజీవి పసుపులేటి సమ్మయ్య 3వ వర్ధంతిని మండల కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలో ఉన్న అనాథ దివ్యంగులకు పసుపులేటి సమ్మయ్య భార్య పసుపులేటి కరుణ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అమ్మ నాన్నలు లేని అనాథ దివ్యాంగ చిన్నారుల మధ్య తన భర్త పసుపులేటి సమ్మయ్య వర్ధంతిని నిర్వహించిన కరుణను ప్రత్యేకంగా అభినందించారు. మన కుటుంబానికి సంబంధించిన ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలోని పిల్లల మధ్య జరుపుకోవడం వలన ఇక్కడ ఉన్న అనాథ దివ్యాంగ పిల్లలకు కూడా ప్రయోజనం కలుగుతుందని, మానవత్వంతో ప్రతి ఒక్కరు దివ్యాంగులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కరుణ, శ్రీలక్ష్మి సారిక, ప్రణవి, సమ్మయ్య కుమారులు పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి వివేక్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.



## పెట్టుబడులకు గమ్యంగా ఎపిని నిలిపా

**రూ.1667 కోట్లలో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి**
**పోలవరం కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం**
**టిడిపి కొనసాగివుంటే 2021 కల్లా పోలవరం పూర్తయ్యేది**
**రాజధానితో రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి**
**జగన్ రాకతో పరిస్థితి అంతా తారుమారైంది**
**జగన్ రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు**
**సేవల రంగం అభివృద్ధి చెందితేనే పురోగతి సాధ్యం**
**వైకాపా ఆర్థిక అవకతవకలపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల**

అమరావతి,జూలై26: విభజిత ఎపిలో 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని.. రూ.16లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ.5లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే వైకాపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44లక్షలుగా ఉందని చెప్పారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు. విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46 శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుందని అన్నారు. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుది. రూ.1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీమ ను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేది. న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏఐకి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల ద్వారా 7.72లక్షల ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది. దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్ రూ.6.94 లక్షల కోట్లు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ.76,195 కోట్లు తగ్గిపోయిందన్నారు. ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు, గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. గత ప్రభుత్వం కేంద్ర పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఏఆర్ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏఆర్ఈటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారని చంద్రబాబు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలను ఏవిధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని.. వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తాం. అటు కేంద్ర ప్రభుత్వ సాయం.. ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్లాలి. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలి. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలి. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పనిచేయాలని సీఎం కోరారు.

## గత ప్రభుత్వ హయాంలో ప్రకటన దోపిడీ

**సొంత పత్రికకు ప్రకటనల ద్వారా వందల కోట్లు**
**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో టిడిపి సభ్యుల ఆందోళన**
**సబాసంఘం వేయాలన్న డిమాండ్ పరిశీలిస్తామన్న మంత్రి**

అమరావతి,జూలై26: వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రకటనల కుంభకోణంపై హౌస్ కమిటీ వేయాలని తెదేపా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రవణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, బెందాళం అశోక్ మాట్లాడారు. 2019-24 మధ్య రూ.850 కోట్ల మేర పత్రికల్లో ప్రకటనలకు ఖర్చు చేశారని.. దీనిలో పక్షపాత ధోరణి ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఏబీసీ (ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్) నివేదికకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో పౌరసంబంధాల శాఖ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 15 రోజులకు తమకు కావాల్సిన పత్రికలు, మీడియాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ఇచ్చి అనుచిత లబ్ది కలిగించారన్నారు. నాటి సీఎం జగన్ సతీమణి ఆధ్వర్యంలో నడిచిన సాక్షి పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనల డబ్బు చెల్లించారని ఆరోపించారు. అనంతరం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దీనిపై వివరణ ఇచ్చారు. సభ్యుల డిమాండ్ మేరకు హౌస్ కమిటీ వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ అంశంపై స్పీకర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2019-24 మధ్య ప్రకటనల్లో పక్షపాత ధోరణి వాస్తవమేనని.. దీనిపై విచారణ జరిపిస్తామని వెల్లడించారు. ఒక్క సాక్షి పత్రికకే రూ.400కోట్ల మేర కేటాయించారని మంత్రి తెలిపారు.పత్రికలకు వైసీపీ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చే విషయంలో భారీ కుంభకోణం జరిగిందని సమాచారశాఖ మంత్రి పార్థసారథి ఆరోపించారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడంలో పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక్క సాక్షి పత్రికకే మొత్తం రూ. 420 కోట్ల అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చారని, ఒక జీవోను అడ్డుపెట్టుకుని అధికారులు విచ్చలవిడిగా వ్యవహరించారని, స్పీకర్‌తో మాట్లాడి హౌస్ కమిటీ వేస్తామని మంత్రి స్పష్టం చేశారు. విజయకుమార్ రెడ్డిని రిలీవ్ చేయకుండా సీఎస్, ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించారని తేలిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. సర్క్యులేషన్ ప్రకారం కూడా అధికారులు వ్యవహరించలేదని, దీనిపై విచారణ చేసి.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. సమాచార శాఖ ప్రజలు కోసం కాకుండా... జగన్ కోసం పని చేసిందని, ప్రకటనల్లో చంద్రబాబును విమర్శించారని.. ఇటువంటి ధోరణి గతంలో లేదని నక్కా ఆనంద్ బాబు అన్నారు. సాక్షికి రూ. 390 కోట్లు ఇచ్చారని, అలాగే సర్క్యులేషన్ లేని ఇంగ్లీష్ పత్రికలకు కోట్ల రూపాయలు దోచి పెట్టారని ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియా ద్వారా ఎన్నికల్లో సర్వే చేయించారని, డిజిటల్ మీడియా ద్వారా వందల కోట్లు దోచి పెట్టారని, సాక్షి ఉద్యోగులను ఇందులో పెట్టారని విమర్శించారు. ఎ డ్రీమ్ అనే చెత్త ఛానల్‌ను తీసుకువచ్చి పదవి కట్టబెట్టారని, దేవేందర్ రెడ్డిని తీసుకువచ్చి చైర్మన్‌ను చేసి దోచి పెట్టారని నక్కా ఆనంద్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొన్ని అనుకూల మీడియాలను అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా జగన్ వ్యవహరించారని, సచివాలయాలకు, వాలంటీర్లకు సాక్షి పేపర్లు కట్టబెట్టడం చేశారని, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని బెందాలం అశోక్ ఆరోపించారు. దీనిపై వెంటనే హౌస్ కమిటీ వేయాలని.. సొమ్మును రికవరీ చేయాలని ఆయన కోరారు. ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రిని డిపార్ట్‌మెంట్ తప్పుదోవ పట్టించిందని, సాక్షికి రూ. 292 కోట్లు, ఈనాడుకు రూ.190 కోట్లు, ఆంధ్రజ్యోతికి రూ. 21 లక్షల ప్రకటనలు ఇచ్చారని శ్రావణ్ కుమార్ అన్నారు. ఏబీసీ సర్క్యులేషన్ ప్రకారం చేయలేదని ఆరోపించారు. ఇది పెద్ద కుంభకోణమని...దీనిపై. వెంటనే విచారణ చేయాలని కోరారు. సర్క్యులేషన్ పెంచుకోవడం కోసం వాలంటీర్లు, సచివాలయం సిబ్బందికి ప్రభుత్వ సొమ్ముతో సాక్షి పత్రిక కొనిపించారని విమర్శించారు. ఈ డబ్బంతా సీఎం ఛానల్, పేపర్‌కు ఇచ్చారన్నారు. ఐదేళ్లు దోచుకున్నారని, కమిషనర్ విజయకుమార్ రెడ్డికి బదిలీ అయిందని, విచారణ పూర్తి అయ్యేవరకు ఆయనను రిలీవ్ చేయకూడదన్నారు. అడిషనల్ కమిషనర్ కస్తూరిపై చర్యలు తీసుకోవాలని, ప్రతి పథకంను నాలుగుగా విభజించి ప్రకటనలు ఇచ్చారన్నారు. జగన్ కోసం, సాక్షి మీడియాకు లాభం చేకూర్చేందుకు ప్రకటనలు ఇలా ఇచ్చారని ఆరోపించారు.

# పంపులు మీరు ఆన్ చేస్తారా.. మమ్ములను చేయమంటారా?

మొదటిపేజీ తరువాయి..

చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు



సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మీ పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని అన్నారు. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చు. మిడ్‌మానేరు గత ఐదారేండ్లు నిండుగా ఉంది. ఇప్పుడు ఎడారిగా మారింది. పంప్‌హౌస్‌లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజలకు ఈ విషయాలన్నీ అర్థమైపోయినయి. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తం. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం. సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తం. తెలంగాణ బీడు భూములకు నీళ్లు అందిస్తం. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీలో నిలదీస్తం. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ప్రపంచమంతా గుర్తించింది. ఎందరో మేధావులు కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రశంసించారు. చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్టుపై విషప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని అద్భుతమైన ప్రాజెక్టును నిర్మించాం. అన్నారం, సుందిళ్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. గ్రౌడింగ్ అనేది నిరంతరం పక్రియ, 2020లోనూ చేశామని ఇంజినీర్లు చెప్పారు. రైతుల మీద కాంగ్రెస్ రాజకీయాలు బంద్ చేయాలి. కేసీఆర్ ఇంతగొప్ప ప్రాజెక్టును నిర్మిస్తే వాడుకునే తెలివి కాంగ్రెస్‌కు లేదు.' అని కేటీఆర్ విమర్శించారు. నెపల్లిలో నీటి లభ్యత ఎక్కువ అని కేసీఆర్ గుర్తించారని, అందుకే అక్కడ పంప్ హౌస్ కట్టారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సమైక్య పాలకులు ప్రాణహిత కలిసిన తర్వాత గోదావరిపై ఎక్కడా ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో చిన్న లోపం.. ప్రపంచంలో ఎక్కడైనా జరుగుతాయన్నారు. ఆ చిన్న లోపాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే ఒక మోటర్ ఆన్ చేయొచ్చని తెలిపారు. నీటిని ఎత్తిపోస్తే చివరి సూర్యాపేట, డోర్నకల్ వరకు నీళ్లు అందించవచ్చని చెప్పారు. కేసీఆర్‌ను బద్నాం చేసి బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అన్ని ÷ర్ అయ్యారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే నీటి ఎత్తిపోతను ఆపారని ఆరోపించారు. ఎల్ఎండీ, మిడ్ మానేరులో టీఎంసీలకు పైగా నీళు ండేవని, ఇప్పుడు అసలు నీటి జాడే లేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం నుంచి ప్రభుత్వం వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ వెంట సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు. నీతి అయోగ్ సమావేశ బహిష్కరణపై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ప్రధాని మోదీతో సమావేశాన్ని నాడు కేసీఆర్ బాయ్‌కాట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టిందని, ఇరువురు కుమ్మక్కయ్యారని ఆరోపించిందని చెప్పారు. మరి ఇప్పుడు నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాని రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించడంపై కాంగ్రెస్ ఏం చెబుతుందని ప్రశ్నించారు. ప్రధాని మోదీని చోటే భాయ్ ఎందుకు కలవానుకోవడం లేదు?, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడాలని ఎందుకు అనుకోవడం లేదని ఎక్స్ వేదికగా నిలదీశారు. తెలంగాణ పట్ల కేంద్రం అనుసరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు అప్పట్లో సీఎం కేసీఆర్ ప్రకటిస్తే పీసీసీ అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానిని నిలదీయడానికి నీతి అయోగ్ సమావేశం ఒక మంచి అవకాశమని వాదించారు. ఆ సమావేశానికి సీఎం కేసీఆర్ వెళ్లాలని డిమాండ్ చేశారు. అదే రేవంత్‌రెడ్డి ఇప్పుడు సీఎంగా కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తు న్నట్టు బుధవారం శాసనసభలో ప్రకటించిన విషయం తెలిసిందే. నీతి అయోగ్ సిఫారసులకు కేంద్రం విలువ ఇవ్వనప్పుడు ఆ సమావేశానికి వెళ్లడంలో అర్థం లేదనే బహిష్కరిస్తున్నట్టు రెండేండ్ల కిందట సీఎం కేసీఆర్ ప్రకటించారు. మిషన్ కాకతీయకు రూ.5 వేల కోట్ల గ్రాంట్, మిషన్ భగీరథకు రూ.19,500 కోట్ల గ్రాంట్ తెలంగాణకు ఇవ్వాలని నీతి అయోగ్ చేసిన సిఫారసును కేంద్రం పట్టించుకోకపోవడంతో.. నిరసనగా నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు కేసీఆర్ వివరించారు. కేంద్రం వైఖరిని తప్పు పట్టాల్సింది పోయి అప్పుడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్ నిర్ణయాన్నే తప్పుపట్టారు.

# కాళేశ్వరం వ్యయం అడ్డగోలుగా పెంచారు

మొదటిపేజీ తరువాయి..

కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది.



మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ÷ల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని, అందుకు ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు కేసు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తప్పులు చేసినందుకు ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## వ్యవసాయానికి 72వేల కోట్లు కేటాయించడం అరుదు


మొదటిపేజీ తరువాయి..

రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷-లలెముల, పాలమూరు- రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర బ్జడెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు. తెలంగాణ నిధులు కేటా యింకపోవడం బీజేపీకి తెలంగాణపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట్10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బ్జడెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బ్జడెట్ కాదన్నారు. ఎవరి బ్జడెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బ్జడెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు.

## ఉత్తరాఖండ్‌లో విరగిపడ్డ కొండచరియలు

మొదటిపేజీ తరువాయి..

కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గతేడాది కూడా ఈ ఆలయానికి వెళ్లే మార్గంలోని ఓ వంతెన కూలిపోయింది. దీంతో మార్గమధ్యలో చిక్కుకుపోయిన దాదాపు 300 మంది యాత్రికులను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా తరలించాయి.



## సత్వరమే పెద్దవాగు మరమ్మత్తులు

మొదటిపేజీ తరువాయి..

ఆయన తెలిపారు. రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టు కింద రైతుల పంటలకు సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967